# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 2 సంచిక - 6,7 కృష్ణా/విజయవాడ జూన్ & జులై - 2020 పేజీలు -52 రూ.15.00






బదిలీలపై జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు



సమస్యలపై మంత్రికి ప్రాతినిధ్యం - పి.బాబురెడ్డి యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి



డిపార్ట్‌మెంట్ పరీక్షలలో మైనస్ మార్కులు తొలగించాలని
ఏపిపిఎస్‌సి కార్యదర్శికి ప్రాతినిధ్యం



మున్సిపల్ సమస్యలపై ప్రాతినిధ్యం




ఫ్యాప్టో నిరసన




సమస్యలపై విద్యాశాఖమంత్రితో ఫ్యాప్టో



పాఠశాల సర్వే కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి



పాఠశాల సర్వే కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**పొక్కిరెడ్డి బాబురెడ్డి**
**షేక్ సాబ్జీ**
**సిహెచ్.శ్రీహరి**
**పి.రమణారెడ్డి**


### ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - 4 |
| పాఠశాల సర్వే | - 5 |
| కరోనా కాలంలో కేరళ చదువులు | - 7 |
| కళ్ళకు కనబడుతూ ఉన్నా... | - 8 |
| కరోనా కాలంలో పిల్లల చదువులు | - 9 |
| ప్రశ్నోత్తరాలు | - 11 |
| **ఉద్యమ వార్తలు** | |
| వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 13 |
| పోరాటాలు - నిరసనలు | - 30 |
| సదస్సులు - సమావేశాలు | - 34 |
| కుటుంబ సంక్షేమ పథకం | - 37 |
| సామాజిక సేవా కార్యక్రమాలు | - 38 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 41 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# బడికి దారేది?

**క**రోనా ప్రభావంతో విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడింది. నానాటికి పెరిగి పోతున్న కరోనా వలన పాఠశాలలు ఎప్పుడు తెరుచుకుంటాయో తెలియని పరిస్థితి. బడిగంట ఎప్పుడు మోగుతుందో అని ఎదురు చూడాల్సిన దుస్థితి. గత నాలుగు మాసాలుగా పిల్లలు బడికి దూరంగా వున్నారు. వారి భవిష్యత్తు పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. విద్యార్థులను బడిని ఎలా అనుసంధానం చేయాలి, విద్యార్థులను ఉపాధ్యాయులను ఎలా కలపాలి అనేది విద్యారంగ శ్రేయోభిలాషులను కలిచివేస్తున్న ప్రశ్నలు. మహమ్మారి తీవ్రతను ఎదుర్కొంటూనే పిల్లల భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాల్సిన పరిస్థితి. సుదీర్ఘకాలం పిల్లలు చదువులకు దూరం అయితే వారి భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం సప్తగిరి ఛానల్ ద్వారా పాఠాలు బోధిస్తున్నామని అంటోంది. కాని ఎంతమందికి ఆ సౌకర్యం అందుబాటులో వుంది? మారుమూల గిరిజన ప్రాంతాలలో టీవి సౌకర్యం లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఉన్న కుటుంబాలలో కూడా పొట్టకూటికోసం తల్లిదండ్రులు బయటకు వెళ్ళిపోతే టీవీల ముందు విద్యార్థులను కూర్చోబెట్టేది ఎవరు? కేంద్ర ప్రభుత్వం కూడా ఆన్‌లైన్ బోధన చేయాలంటోంది. కాని ఆన్‌లైన్ విధానం అందుబాటు గురించి ఆలోచించే పరిస్థితి మాత్రం లేదు. కేరళ తరహా బోధనను అధ్యయనంచేసి అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేర సమస్య తీరుతుంది. ఆన్‌లైన్ బోధన నూరుశాతం ప్రత్యామ్నాయం కాజాలదు.

సందట్లో సడేమియా అన్నట్లు కొన్ని బడా కార్పొరేట్ విద్యాసంస్థలు ఆన్‌లైన్ బోధన పేరుతో ఫీజులు దండుకోవటం ప్రారంభించినాయి. టీచర్ల జీతాలు పేరు చెప్పి వసూళ్ళ పర్వానికి తెరలేపారు. లక్షలాది ఫీజులు వసూలు చేసిన కార్పొరేట్ విద్యాసంస్థలు కనీసం 4 నెలలు పాటు ఇన్నాళ్ళు తమ సంస్థకు ఊడిగం చేసిన ఉపాధ్యాయులకు జీతాలు ఇవ్వాలనే సామాజిక స్పృహను మరిచిపోయాయి.

ఆన్‌లైన్ బోధనలో అనేక సమస్యలు ఉన్నాయి. విద్యార్థికి, విద్యార్థికి మధ్య ఉండాల్సిన సాంగత్యం ఉండదు. అర్థం అయినా కాకపోయినా తెలుసుకొనే పరిస్థితి ఉండదు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్య పరిస్థితి దెబ్బతినే అవకాశం వుంటుంది. కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్న మాట వాస్తవం. రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానిమాట కూడా వాస్తవమే. అయినా విద్యార్థులను, బడిని తగు జాగ్రత్తలు తీసుకుంటూనే కలపవలసిన విధానమేంటో విద్యారంగ శ్రేయోభిలాషులు, ప్రభుత్వం ఆలోచించాలి.

ఆ ఆలోచనలలో భాగంగానే తల్లిదండ్రుల అభిప్రాయం తెలుసుకొనే పని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 45వేలమంది తల్లిదండ్రులను సర్వే చేసి వారి అభిప్రాయాలను సేకరించింది. తల్లిదండ్రులు ఏకోన్ముఖంగా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకొని పాఠశాలల ద్వారా విద్యాబోధన అందించాలని కోరుతున్నారు. ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితులలో పరిష్కారం కోసం ఆలోచన చేసి ఉన్నంతలో పరిష్కార మార్గాలు ప్రభుత్వానికి ఇవ్వనుంది.

చిన్నారులు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బడుగు బలహీనవర్గాల పిల్లలు సాధ్యమైనంత త్వరగా తిరిగి చదువులోకి మళ్ళే విధంగా, బడివైపు అడుగులు వేసే విధంగా దారులు వెతకాల్సిన బాధ్యత అందరి మీద ఉంది.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**



# జాతీయం అంతర్జాతీయం

## బడికి దూరం కానున్న కోటి మంది చిన్నారులు

కరోనా లాక్‌డౌన్, ఇతర ఆంక్షల ఫలితంగా గత నాలుగు నెలలుగా పాఠశాలలు మూతబడడంతో కోటి మంది చిన్నారులు పాఠశాలలకు శాశ్వతంగా దూరమయ్యే పరిస్థితి వచ్చిందని బ్రిటన్‌కు చెందిన ఒక చారిటీ సంస్థ అంచనా వేసింది. కరోనా మహమ్మారి విజృంభణతో విద్యారంగంలో అసాధారణ ఎమర్జెన్సీ ఏర్పడిందని, పాఠశాలల మూసివేతతో 97 లక్షల మంది పిల్లలు బడికి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని 'సేవ్ ద చిల్డ్రన్' సంస్థ తెలిపింది. పాఠశాలు, విశ్వవిద్యాలయాల్లో చదివే 160కోట్ల మంది యువకులు ప్రస్తుతం విద్యకు దూరంగా ఉన్నారు. ఈ సంఖ్య ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం విద్యార్థుల్లో 90 శాతం కన్నా ఎక్కువ. 'మానవ చరిత్రలో తొలిసారిగా, ప్రపంచవ్యాప్తంగా ఒక యావత్ తరం ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోతోంది' అని ఆ సంస్థ పేర్కొంది.

## కట్టడి సాధ్యమే...! ధారవి ఓ ఉదాహరణ
## కరోనా నియంత్రణపై ప్రపంచ ఆరోగ్య సంస్థ

కరోనా వైరస్ ఎంతగా విస్తరించినా కట్టడి చేయడం సాధ్యమేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) తెలిపింది. భారత్‌లోని అతిపెద్ద మురికివాడ ధారవి కరోనాను నియంత్రించిన తీరే దీనికి నిదర్శనమని పేర్కొంది.

## కేరళ చూపిన మార్గం ...

6.50 లక్షల మంది పేద ప్రజానీకం జీవించే ముంబాయిలోని ధారవిలో ఏప్రిల్ ఒకటిన మొదటి కరోనా కేసు నమోదైంది. ఆ నెలా ఖరుకు దాదాపుగా 500 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఒక దశలో సామాజిక వ్యాప్తి చోటుచేసుకుందేమోనన్న అనుమానాలు వ్యక్తమైనాయి. 12శాతం వృద్ధిరేటుతో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో అప్పటికే కరోనా కట్టడిలో విజయవంతమైన కేరళ నమూనాను అనుసరించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేరళ ప్రభుత్వం 150 మంది వైద్య బృందాన్ని ముంబాయికి పంపింది. కేరళ బృందం రావడంతో కట్టడి వ్యూహం మారింది. కిక్కిరిసిన నివాసాలు, సామూహిక మరుగుదొడ్లు ఉండే ధారవిలో ఐసోలేషన్ పాటించడం సాధ్యం కాదన్న అభిప్రాయాన్ని కేరళ వైద్య బృందం వ్యక్తం చేసింది. దీంతో పెద్ద సంఖ్యలో ఐసోలేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రోగి వచ్చేంతవరకు ఎదురుచూడకుండా పెద్ద సంఖ్యలో పరీక్షలు నిర్వహించడం ద్వారా రోగులను గుర్తించడం. వారి కాంట్రాక్టులను వెతకడం, ఐసోలేషన్ కేంద్రాలకు తరలించి చికిత్స చేయడం వంటి చర్యలు చేపట్టారు. కేరళ వైద్య బృందం చూపిన ఈ మార్గం వల్లనే తాము కరోనాను అదుపుచేయగలిగామని ముంబాయి మున్సిపల్ కార్పొరేషన్ ప్రకటించింది. ఈ చర్యల కారణంగా ఒకప్పుడు గరిష్టంగా 2,309 కేసులు ఉన్న ధారవిలో ప్రస్తుతం 551 యాక్టివ్ కేసులు మాత్రమే ఉన్నాయి.

## భద్రతా మండలికి భారత్ ఎన్నిక

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి శాశ్వతేతర సభ్యదేశంగా భారత్ ఎన్నికైంది. ఐరాసలో 193 సభ్యదేశాలకు గానూ 192 దేశాలు ఓటింగ్‌లో పాల్గొన్నాయి. శాశ్వతేతర సభ్యదేశంగా విజయానికి మూడింట రెండొంతులు అంటే 128 ఓట్లు అవసరం కాగా, భారత్‌కు అనుకూలంగా 184 ఓట్లు పడ్డాయి. భారత్‌తోపాటు మెక్సికో, ఐర్లాండ్, నార్వే కూడా భద్రతా మండలి తాత్కాలిక సభ్యదేశాలుగా ఎన్నికవగా, కెనడా అపజయం పాలయింది. కొత్తగా ఎన్నికైన నాలుగు దేశాలు భద్రతా మండలిలో రానున్న రెండు సంవత్సరాల(2021-22) పాటు సభ్యులుగా కొనసాగనున్నాయి.



ఎస్.పి.మనోహర్ కుమార్
ప్రధానకార్యదర్శి,కృష్ణా జిల్లా

## విదేశీ విద్యార్థులు స్వదేశాలకు వెళ్లిపోవాల్సిందే నిర్ణయాన్ని వెనక్కు

అమెరికాలోని పలు యూనివర్శిటీలు, నిపుణుల ఒత్తిడితో ఎట్టకేలకు ట్రంప్ సర్కార్ వెనక్కుతగ్గింది. ఆన్ లైన్ క్లాసులను ఎంచుకున్న విదేశీ విద్యార్థులు స్వదేశాలకు వెళ్లిపోవాల్సిందేనంటూ, తీసుకుని వచ్చిన వివాదాస్పద నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది.

## గ్రీస్‌లో 24 గంటల దేశవ్యాప్త సమ్మె విజయవంతం

ప్రజారోగ్యాన్ని, సంక్షేమాన్ని వ్యాపార సరుకుగా మార్చేసి, దీనిని ఒక వినిమయ రంగంగా తయారుచేస్తున్న అన్ని పెట్టుబడిదారీ పెట్టుబడిదారీ ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా గ్రీస్‌లో ప్రభుత్వ ఆసుపత్రులు, ఇతర ప్రజారోగ్య సంస్థల సిబ్బంది ఈ నెల 16న నిర్వహించిన దేశవ్యాపిత సమ్మెకు మంచి స్పందన లభించిందని గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ తెలిపింది.

## జెజె ఆస్పత్రికి విప్లవ కవివరవరరావు

మహారాష్ట్రలోని తలోజా జైల్లో ఉన్న విప్లవ కవి, సామాజిక కార్యకర్త వరవరరావును నవీముంబైలోని జెజె ఆసుపత్రికి తరలించారు. వరవరరావు పూర్తిగా కోలుకునే వరకూ ఆసుపత్రిలోనే ఉంచాలంటూ తెలంగాణ ఫోరం కన్వీనర్ ప్రొఫెసర్ హరగోపాల్ చేసిన వినతిపై స్పందించిన మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనను జెజె ఆసుపత్రికి తరలించింది. కాగా, వరవరరావు ఆరోగ్యం పూర్తిగా విషమించిందని, తమను గుర్తుపట్టలేని స్థితికి చేరుకున్నారంటూ భార్య, కుమార్తెలు ఇటీవల వెల్లడించారు. ఆయనకు కరోనా సోకినట్లు ఆసుపత్రి వర్గాలు ప్రకటించారు.

## భారత్‌లో కరోనా విజృంభణ

భారత్‌లో కరోనా వైరస్ మహమ్మారి ఊహించని రీతిలో విజృంభిస్తోంది. జులై 17 నాటికి దేశంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 10,03,832కు చేరినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తన బులిటెన్‌లో వెల్లడించింది. వీరిలో ఇప్పటివరకు 25,602 మంది మృతి చెందారని ఆరోగ్యశాఖ తెలిపింది. దేశంలో కరోనా సోకిన మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 6,35,757 మంది కోలుకోగా, మరో 3,42,473 యాక్టివ్ కేసులు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో కరోనా కేసుల రికవరీ రేటు 63శాతంగా ఉంది. జూన్ నెల మధ్యలో 50శాతంగా ఉన్న రికవరీ రేటు జులై నాటికి 63శాతానికి పెరిగింది.

ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదిలక్షల జనాభాకు దాదాపు 1630 కేసులు నమోదవుతుండగా భారత్‌లో మాత్రం ఈ సంఖ్య 658గా ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# యుటియఫ్ చేపట్టిన పాఠశాల సర్వే



కోవిడ్-19 ప్రభావంతో విద్యారంగంలో రూపు రేఖలు అన్ని మారిపోతున్నాయి. ప్రపంచంలో పలు దేశాలు విద్యా సంవత్సరం ప్రణా ళిక ఎలా ఉండాలి అనే విషయమై చర్చిస్తున్నారు. మన దేశంలో కూడా ఈ చర్చ తీవ్రంగా నడుస్తోంది. భారత్‌లో కరోనా విజృంభి స్తున్న సమయంలో పూర్తిస్థాయి తరగతి బోధన సాధ్యంకాదు. ఇప్పటికే పదవ తరగతితో సహా పలురకాల పరీక్షలు, ఎంట్రెన్స్ టెస్టులు వాయిదా వేశారు. వచ్చే విద్యా సంవత్సరం ఎలా ప్రారంభిం చాలో తర్జన భర్జన పడుతున్నారు.

ఇప్పటికే ఇటలీ, దక్షిణ కొరియాలు ఆన్‌లైన్ క్లాసులు బోధనతో, వియత్నంలో రెండు రోజులకొకసారి తరగతుల నిర్వహణ, హాం కాంగ్‌లో ఒంటిపూట బడులతో, డెన్మార్క్‌లో పూర్తిస్థాయి తరగతులతో విద్యా సంవత్సరం ప్రారంభించాయి.

మన దేశంలో కేరళ రాష్ట్రం ఆన్‌లైన్ తరగతుల బోధన ప్రారం భించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే అవకాశంగా తీసుకుని ఆన్‌లైన్ విద్యా విధానం ప్రవేశ పెడతామని అదే ప్రత్యామ్నాయ విధానమని అంటోంది. ఎంహెచ్ఆర్‌డి, డిజిటల్ ఎడ్యుకేషన్ అమలుకై కొన్ని గైడ్‌లైన్స్ విడుదల చేసింది.

కార్పొరేట్ పాఠశాలలు ఆన్‌లైన్ బోధన ప్రారంభించాయి. బోధనతో పాటు అడ్మిషన్‌లు, ఫీజులు వసూలు కూడా మొదలైంది.

మన రాష్ట్ర విద్యాశాఖ డిడి సప్తగిరి ఛానల్ ద్వారా బ్రిడ్జ్ కోర్సులు, పాఠ్యాంశాల బోధన ప్రారంభించారు. విద్యార్థుల సందేహాలు తీర్చేం దుకు ఉపాధ్యాయులను వారానికి ఒక రోజు, రెండు రోజులు పాఠశాలలకు వెళ్ళేలా చర్యలు చేపట్టారు.

కార్పొరేట్ విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా బోధన కొనసాగు తోంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆన్‌లైన్ బోధనకు కావలసిన సౌక ర్యాలు అందుబాటులో లేక వెనకబడిపోతున్నారు. కరోనా అనంతర పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలు పెద్దఎత్తున మూతపడతాయని విద్యార్థుల మధ్య తీవ్ర అంతరాలు పెరుగుతాయని యునెస్కో ప్రకటించింది.

ఈ నేపథ్యంలో ఇప్పట్లో విద్యాలయాలు ప్రారంభం అయ్యే పరిస్థితులు కనబడుట లేదు. ఉన్నంతలో విద్యార్థులకు ఏ రూపంలో అయిన విద్యా బోధన అందించాల్సిన అవసరం ఉంది.

తరగతి బోధనకు ఆన్‌లైన్ బోధన ఎప్పటికి ప్రత్యామ్నాయం కాదు కాలేదు అనేది యుటియఫ్ అభిప్రాయం. ఇప్పటికే తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ ఏమిటి అనే ఆందోళనలో ఉన్నారు.

ఈ దశలో ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాబోయే విద్యా సంవత్సరం ఎలా ఉండాలి. తల్లిదండ్రులు, విద్యార్థులు ఏం కోరుకుంటున్నారు.? ఆన్‌లైన్ చదువులెలా ఉన్నాయి, వాటి అందుకునే సౌకర్యాలు ఎంతమందికి ఉన్నాయి? అందరికీ విద్యను అందించాలంటే ప్రభుత్వం ఏం చేయాలి, ఉపాధ్యా యులుగా మనం ఏంచేయాలి అనే చర్చ జరగాలి. అందుకు ఈ సర్వేను యుటియఫ్ చేపట్టింది. 7,065 మంది ఉపా ధ్యాయులు 4,253 గ్రామాలు, 62 పట్టణాల్లో 26,646 మంది తల్లిదండ్రులను 44,644మంది విద్యార్థులను నేరుగా కలిసి ముఖాముఖి చర్చించింది. సర్వే ద్వారా వెల్లడైన అభిప్రాయాల ఆధారంగా అందులో వివరాలు పరిశీలించి క్రింది అంశాలను మీ ముందుకు తెస్తున్నాం. (పూర్తి వివరాలు తర్వాత ప్రచురిస్తాము.)

1. అవకాశం ఉన్న ప్రతిచోట పాఠశాలలు ప్రారంభించాలని తల్లి దండ్రులు ముక్త కంఠంతో కోరుతున్నారు.
2. ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుని పాఠశాలల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి.
   - ఎ) తరగతుల్లో విద్యార్థుల సంఖ్యనుబట్టి షిఫ్ట్ పద్ధతి
   - బి) రోజుకు కొన్ని క్లాసులు నిర్వహించడం
   - సి) ఒక్కపూట బడి నిర్వహించడం
   - డి) బడిలో శానిటైజేషన్, విద్యార్థులకు మాస్కులు ఉపాధ్యా యులకు మాస్కులు, గ్లౌజులతోపాటు ప్రతి పాఠశాల వద్ద హెల్త్ వర్కర్స్‌ని ఏర్పాటు చేయడం.
   - ఇ) మంచినీటి సౌకర్యం, విద్యార్థుల సంఖ్యను బట్టి టాయిలెట్స్ సౌకర్యం పెంచడం.

ఎఫ్) హాస్టల్ విద్యార్థులకు భౌతిక దూరం పాటించేలా గదుల సంఖ్య పెంచడం. అందుకోసం అవసరమైతే ప్రత్యేక భవనాలు అద్దెకు తీసుకోవాలి, లేదా ప్రభుత్వ భవనాలు ఉపయోగించుకోవాలి.

జి) మధ్యాహ్న భోజనం కోవిడ్ ప్రభావం తగ్గేవరకు విద్యార్థుల ఇళ్ళకు సరఫరా చేయాలి.

3. బోధనా కార్యక్రమాలు ఆన్‌లైన్ కంటే ఆఫ్‌లైన్‌లోనే ప్రాధాన్యత ఇవ్వాలని 90 శాతంపైగా తల్లిదండ్రులు, విద్యార్థులు కోరుతున్నారు.

4. తప్పనిసరి పరిస్థితుల్లోనే ఆన్‌లైన్ క్లాసులకు ఏర్పాట్లు చేయాలి. ఆన్‌లైన్ తరగతులు వినడానికి కావలసిన ఏర్పాట్లు అందరికీ లేనందున

ఎ) ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లాంటివి అందించాలి. అందులో పాఠాలను డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలి.

బి) ఫైబర్‌నెట్ వర్క్ ద్వారా అందరికీ నెట్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలి.

సి) అన్ని పాఠశాలలకు, గ్రామ పంచాయితీలకు టీ.వీ., కంప్యూటర్స్ లాంటివి సరఫరా చేసి నెట్ సౌకర్యం కల్పించాలి.

డి) మారుమూల గ్రామాల్లో, గిరిజన ప్రాంతాల్లో స్థానికంగా స్టడీ సెంటర్స్ ఏర్పాటుచేసి వాటి ద్వారా విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించాలి.

ఇ) ఆన్‌లైన్ బోధనలో సందేహాలు తీర్చుటకు ఉపాధ్యాయుల సహకారం అందించాలి.

ఆన్‌లైన్‌లో పాఠాలను బోధించుటకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఆన్‌లైన్‌లో చెప్పిన పాఠాలు యూట్యూబ్‌లో ఉంచితే పలుమార్లు చూసే అవకాశం ఉంటుంది.

ఎఫ్) ఉపాధ్యాయులు స్వంతంగా ప్రాజెక్ట్ వర్క్‌లు, వర్క్ షీట్‌లు తయారుచేసి విద్యార్థులకు అందించాలి. వాటిని ఉపయోగించేలా పర్యవేక్షించాలి.

జి) ఉపాధ్యాయులు స్వయంగా పాల్గొనే అవకాశం లేనప్పుడు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా అవి అందుబాటులో ఉన్న వారికి సహకరించాలి.

హెచ్) టీ.వీ. ఛానల్‌లో అయిన, ఆన్‌లైన్ పాఠాలు అయినా విద్యార్థులు ఫాలో అయ్యేలా ఎప్పటికప్పుడు వారిని ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి.

ఐ) తల్లిదండ్రులతో రెగ్యులర్‌గా సంబంధాలు కలిగి ఉండాలి.

జె) బడిలోని కథల పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలి. వాటిని చదివేలా ప్రోత్సహించాలి.

స్థానిక పరిస్థితులను బట్టి ఇంకా మరెన్నో అవకాశాలు ఉపాధ్యాయులు ఆలోచించి అమలు చేయాలి.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ. 520002.

ఇ-మెయిల్ **:ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**- సంపాదకవర్గం**

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ **: ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**- సంపాదకవర్గం**

# కరోనా కాలంలో కేరళ చదువు

## ఒక్కరోజూ వృథా గాలేదు ఒక్క విద్యార్థినీ వదల్లేదు



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

(కరోనా కలంలో ఏ రాష్ట్రంలోనూ పాఠశాలలు తెరవలేదు. పిల్లల చదువులు అగమ్యగోచరంగా మారాయి. కరోనా నియంత్రణలో ప్రపంచానికే ఆదర్శంగా వున్న కేరళ మరి విద్యా సంవత్సరాన్ని ఎలా కాపాడుతోంది? దీన్ని ఆ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ సి. రవీంద్రనాథ్ గారు యు.టి.యఫ్ కోసం చేసిన ఆన్‌లైన్ భాషణ నుంచి తెలుసు కొందాం)

కరోనా నియంత్రణలో మేము ఒక ఆదర్శంగా నిలవగలిగాం. మరణాల్ని బాగా తగ్గించాం. మా రాష్ట్రానికి ఇతర దేశాల నుంచి, రాష్ట్రాలనుంచి లక్షలమంది తిరిగి వచ్చారు. ఇది ఏ రాష్ట్రంలోనూ లేని పరిస్థితి. అయినా ప్రణాళికా బద్ధంగా పనిచేసి ప్రజల భాగస్వామ్యంతో కరోనాను కట్టడి చెయ్యగలిగాం.

**పరీక్షలు ఒక సవాలు**

కరోనా అన్ని రంగాల్ని అతలాకుతలం చేసింది. అందులో విద్యారంగం కూడా ఒకటి. రాష్ట్రంలో 42 లక్షల మంది విద్యార్థులున్నారు. మార్చిలో జరగాల్సిన పరీక్షలు లాక్‌డౌన్ వల్ల నిలిపేయాల్సివచ్చింది. ఏప్రిల్‌లో జరపడానికి కేంద్రం జారీచేసిన మార్గదర్శకాలు అంగీకరించలేదు. మాకుఇదొక సవాలుగా మారింది.

కానీ సంకల్పం వుంటే ఏదైనా సాధ్యమే. మే 26 నుంచి పరీక్షలకు సిద్ధమయ్యాం. స్కూలు ఫైనల్ పరీక్షలతో పాటు, 11,12 తరగతుల పరీక్షలు, వొకేషనల్ పరీక్షలు జరపడానికి సన్నాహాలు పకడ్బందీగా చేశాం. వీటికి 13 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

పరీక్షలు జరుపుతున్నా కరోనా మార్గదర్శకాల్ని వేటినీ మేము ఉల్లంఘించలేదు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు రావడం పెద్ద సమస్య. దీన్ని అధిగమించడానికి పెద్ద ఎత్తున బస్సుల్ని వినియోగించాం. ఏ కేంద్రానికి ఎంతమంది అభ్యర్థులు హాజరవుతారో మ్యాపులు రూపొందించాం. పాఠశాల బస్సుల్ని అన్నింటిని వాడుకొన్నాం. ఇతర సాధనాలూ వినియోగించుకొన్నాం. అలాగే పరీక్షలయ్యాక విద్యార్థుల్ని జాగ్రత్తగా ఇళ్ళకు చేర్చాం. స్వంత రవాణాతో పిల్లలు పరీక్షా కేంద్రాలకు రావాల్సిన అవసరాన్ని లేకుండా చేశాం. స్థానిక సంస్థలు, సహకార సంస్థలు దీనికెంతో సహకరించాయి. ఎక్కడికక్కడ ఆ ప్రాంత పిల్లల్ని అవి తరలించాయి. వీటి వాహనాల్ని కూడా వాడుకొన్నాం. దీని వల్లనే మాపని సులభమైంది.

పాఠశాల గేట్లనుంచి ప్రతీదీ శానిటైజ్ చేశాం. పిల్లల్ని అందరినీ థర్మల్ స్కానింగు చేసిన తర్వాతనే లోనికి అనుమతించాం. జ్వరం వున్నవారిని వేరుచేశాం. పిల్లలందరూ చేతులు కడుక్కొని పరీక్షల గదుల్లోకి ప్రవేశించేలా ఏర్పాటు చేశాం.

పరీక్షలను నిర్వహించే టీచర్లందరికీ చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్కు తప్పని సరిచేశాం. పరీక్షాగదుల్ని ముందుగానే శానిటైజ్ చేశాం. పిల్లల్ని దూరంగా కూర్చోబెట్టాం.

పరీక్షలయ్యాక సమాధాన పత్రాల కట్టల్ని ఏడురోజులు స్కూల్లోనే జాగ్రత్త చేశాం. ఆ తర్వాత మాత్రమే మూల్యాంకనా కేంద్రానికి తరలించాం. అక్కడకూడా పెద్దఎత్తున రోజూ శానిటైజ్ చేశాం. కరోనా నిబంధనలన్నిటిని పాటించాం. పరీక్షా ఫలితాల్ని అనుకొన్నట్టు జూన్ మొదటివారంలో ప్రకటించాం. మా రాష్ట్రంలో పరీక్షలు మార్చికి బదులు మే నెలలో జరిగాయి తప్ప పరీక్షలు తగ్గించడం, అరకొరగా జరగడం, జరక్కపోవడం అనే సమస్యలే వుత్పన్నంకాలేదు. మా పరీక్షల వల్ల ఒక్క సమస్యా ఉత్పన్నం కాలేదు.

**ప్రత్యామ్నాయ బోధన**

ఇప్పుడు పాఠశాలల ప్రారంభం ఎలా అనే సమస్య వచ్చింది. జూన్ మొదటివారంలో మేము స్కూళ్ళు తెరవాలి. లాక్‌డౌన్ నిబంధనలు దీనికి అంగీకరించవని అర్థమవుతూనేవుంది. ఇక ఆన్‌లైన్ విధానం తప్ప మరో మార్గంలేదు. సాంప్రదాయక విధానం కుదరదు.

దీనిపై ఒక సర్వే నిర్వహించాం. మొత్తం 42 లక్షలమంది విద్యార్థుల్లో రెండులక్షల మందికి అన్‌లైన్ సదుపాయాలు లేవని తేలింది. రెండువారాలు నమూనా పాఠాలు చెప్పాము. ఆ తర్వాత పూర్తి స్థాయికి వెళ్ళాము. టెలివిజన్ పాఠాలకు మేము ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము.

సమస్య అందరికీ పాఠాలు అందడం. పంచాయితీలు దీనిలో పెద్ద పాత్ర పోషించాయి. సహకార సంఘాలు, స్థానిక గ్రంథాలయాలు బాగా తోడ్పడ్డాయి. పేదల నివాస ప్రాంతాల మీద ప్రత్యేకంగా కేంద్రీకరించాల్సి వచ్చింది. సామూహిక స్టడీ సెంటర్లు స్థానిక భాగస్వామ్యంతో ప్రారంభించాల్సి వచ్చింది. ఇటాంటివి కేరళలో 50వేల వరకు వుంటాయి.

మరో అంశం పాఠ్యపుస్తకాలు. పుస్తకాలు లేకుండా తరగతులు నిర్వహించలేము. అందువల్ల యధావిధిగా పాఠ్యగ్రంథాల్ని ముద్రించాము. ఇళ్ళకే అందించేశాము. దీనివల్ల బడి తెరవలేదన్న కొరత కన్పించకుండా చెయ్యగలిగాము.

కొంతమందికి ల్యాప్‌ట్యాబ్‌లు కొనడానికి రుణాలిచ్చాము, ఇలాంటి వారు లక్షమందికి పైగా వున్నారు. ఆన్‌లైన్ పాఠాలకు పరిమితి వుంది. అది ప్రత్యామ్నాయం కాదని మేము గట్టిగా నమ్ముతున్నాము. తరగతిగదిలో ఉపాధ్యాయుడు బోధించడానికి తెరమీద పాఠాలు వినడానికి చెప్పలేనంత తేడా వుంది. ఇంటి వాతావరణం బడి వాతావరణం ఒకటిగావు. అందరికీ ఇళ్ళు సౌకర్యవంతంగా వుండవు, దీనివల్ల అభ్యసనంలో అసమానతలు తలెత్తే ప్రమాదం వుంది. స్కూళ్ళు తెరిచేటప్పటికి విద్యార్థుల ప్రమాణాల్లో తేడాలు వచ్చేస్తాయి. ఇది పెద్ద సమస్య. దీన్ని పూర్తిగా తొలిగించలేము.

**(తరువాయి 10వ పేజీలో)**

# కళ్ళకు కనబడుతూ ఉన్నా.....


ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

**మా**నవ సమాజ ప్రారంభం నుండి జీవుల పరిణామ క్రమం మీద రెండు భిన్న ధోరణులు వ్యక్తమవుతున్నాయి . మొదటి ధోరణి పదార్థం నుండి చైతన్యం వస్తుందని, నిర్జీవ పదార్థం నుండి జీవపదార్థం ఉద్భవించినది. రెండవ వాదన ఆలోచన లనుండి పదార్థం ఏర్పడింది అని, జీవులను సృష్టించడం జరిగిందని ప్రచారం సాగుతోంది. డార్విన్ జీవ పరిణామ వాదం శాస్త్రీయంగా ముందుకు తెచ్చిన అంశాలు మొదటి వాదనను బలపరుస్తూ ఉన్నాయి. రెండో వాదాన్ని బలపరిచే వారు ఈ వాదన చుట్టూ తాత్విక చింతన భావాలు, బలపరిచే నమ్మకాలను వేల సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నారు. ఈ వాదనలలో ఏది వాస్తవం ,ఏది అవాస్తవం అనే చర్చ కంటే (తత్వశాస్త్రం లో మొదటివాదనను భౌతిక వాదం అని, రొండో వాదన ను బావవాదం అని అంటారు) భౌతికంగా సమాజంలో జరుగుతున్న విషయాలు, కంటికి కనబడుతూ ఉన్న వాస్తవాలను అంగీకరించ దానికి కూడా సిద్ధపడకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి .తన వ్యక్తిగత స్వలాభం ని నెరవేర్చుకునే టప్పుడు ప్రపంచాన్ని విశ్లేషించే పద్ధతి ఒక రకంగానూ, సమాజం మొత్తం స్వలాభాన్ని నెరవేర్చటానికి ప్రపంచాన్ని విశ్లేషించే పద్ధతి మరొక రకం గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించదు .ఎందుకంటే ప్రతి మనిషి తత్వ శాస్త్ర ప్రకారం ఏదో ఒక వాదన ను బలపర్చే వారిగా ఉంటారు. బస్సు ఎక్కి ఊరు ప్రయాణం చేసేటప్పుడు దారిలో ఎవరైనా ప్రయాణికుడు ఎక్కడానికి ప్రయత్నం చేస్తే" ఎక్కడ ఖాళీగా ఉంది బస్సుపోనీ" అని డ్రైవర్ తో పోట్లాడే మనిషి, తనే ప్రయాణం లో ఉండి బస్సు ఆపకుండా వెళితే "నన్ను ఒక్కడిని ఎక్కించుకుంటే ఏమి పోతుందని "కామెంట్ చేయడం మనం గమనిస్తూనే ఉంటాం. "నేను ప్రతిదీ లెక్క కట్టగలను కాంతి వేగాన్ని కూడా. కానీ మనిషి నవ్వు వెనుక దాగిన అసూయ, కుట్రలు, కుతంత్రాలను లెక్కపెట్టలేనని "ఆల్బర్ట్ ఐన్ స్టీన్ అన్నారు. నిరూపణ ఉంటే ఎన్ని రకాల అణిచివేత ఎదురైనా అది సత్యంగానే నిలబడుతుంది. ఆ సత్యముగా నిలబడిన దానిని కంటితో చూస్తూ కూడా నమ్మకపోవడంని ఎలా అర్థం చేసుకోవాలి. ఇక ప్రస్తుతం కరోనా పుట్టుక, పరిణామాల మీద, వైరస్ ని కట్టడి చేసే దాని మీద భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని శాస్త్రీయ, మరెన్నో అశాస్త్రీయ భావాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈనేపథ్యంలో కొన్ని అంశాలను పరిశీలిద్దాం.

**ప్రభుత్వరంగం**

జవాబుదారీతనం లేకపోవటం, నష్టాలకు కారణం ప్రభుత్వ రంగమే అని, ప్రైవేటు రంగంలో జవాబుదారీతనం ఉంటుందని, ప్రతిభావంతులు ఉంటారని (రిజర్వేషన్లు ఉండకపోవడం) అభివృద్ధి చెందాలంటే కార్పొరేట్ మార్కెట్కి సహాయ పడటమే ప్రభుత్వ లక్ష్యం గా ఉండాలనికోరుకునే వారు చాలామంది వున్నారు. కరోనా వైరస్ వచ్చి ప్రపంచాన్ని చుట్టుముట్టి ప్రజల ప్రాణాలు తీస్తుంటే, ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ప్రపంచ దేశాలలో ఉన్న ప్రభుత్వాలు ఎలా విలవిల లాడుతు న్నాయి గమనిస్తున్నాం. కరోనా వచ్చిన సందర్భం లోనే కాదు, ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వ రంగంలో పనిచేసే వైద్యులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలను రక్షించడా నికి కృషి చేశారు. చేనస్తానే ఉన్నారు కానీ ప్రైవేటు రంగంలో, కార్పొరేట్ రంగంలో పనిచేసే ఆసుపత్రులు, పరిశ్రమలు ఐటీలను మూసివేసి ప్రజల ప్రాణాలను ఎప్పుడైనా డబ్బుతోనే కొలుస్తాము అని చెప్పడం చూస్తున్నాము కదా. నిజంగా ప్రైవేటు రంగం తోనే అభివృద్ధి అయితే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి దేశాలలో అన్ని కరోనా మరణాలు ఎందుకు. ప్రైవేటు రంగంలో అభివృద్ధి అంటే పెట్టుబడిదారుల అభివృద్ధి తప్ప ప్రజల అభివృద్ధి కాదు అని కళ్ళకు కనబడుతూ ఉంటే, ఇంకా ప్రైవేటు రంగాన్ని కీర్తించడాన్ని ఏమనాలి?. ప్రజారోగ్యానికి విలువ ఇచ్చి విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని, తద్వారా ప్రజల సంక్షేమం ముడిపడి ఉంటుందని ఆచరణలో చూపిన చాలా దేశాలలో కరోనా కట్టడి చేసాయి. మన దేశంలో కూడా కేరళ ఈ సూత్రాన్ని ఆచరిస్తుంది కనుకే కరోనాని కట్టడి చేయగలిగింది. దేశం మొత్తానికి ఆదర్శంగా నిలబడగలిగింది .ఇప్పటికైనా ప్రైవేటు జపం చేస్తున్న మిత్రులు (తన ఉద్యోగం ప్రభుత్య రంగంలో ఉండాలి, మిగిలిన మొత్తం ప్రవేటు రంగంలో ఉండాలి) ఇప్పటికి ఐనా ప్రభుత్వంరంగమే ప్రజల ప్రాణాలు, హక్కులను నిలబడతాయి అని గమనించాల్సిన అవసరం ఉంది.

**ఎవరి పని వారే చేయాలి**

నిజమే ఎవరి పని వారే చేయాలి .రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ప్రజల అందరి సంక్షేమం కోసం పని చేయాలి. ప్రజల ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి. ప్రజలపన్నుల ద్వారా జీతం తీసుకుంటున్న ఉద్యోగులు ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి. ఉత్పత్తిలో భాగస్వామి అయిన వలస కార్మికుల సంక్షేమ పట్టించుకోవాలి. రోజువారీ తినడానికి తిండి లేక, ఉండడానికి గూడు లేని రక్షణ కరువైన వారినిపట్టించు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులది.వీరు ఎవరు తమపని తాము చెయ్యరు.కానీ కార్మికులు, శ్రమజీవి మాత్రం ఎవరిపని వారే చెయ్యాలి.ఎక్కడో కొడుతుంది కదా! ఏదోమతలబు ఉంది అని పిస్తుందికదా! 1% మంది ప్రయోజనం దాగి ఉంది. 99% మందిని అణిచివేతకు గురిచేసే భావజాలం ఇమిడివున్న సూత్రం. ఈ నినాదం గత మూడు వేల సంవత్సరాల నుండి పదే పదే వల్లిస్తూనే ఉన్నారు. కష్టజీవులు ఎవరి పని వారే చేయాలి, ప్రశ్నించకూడదు, చెప్పినట్టు వినటమే మీ పని పేద ప్రజలకు వర్తించే సూత్రాన్ని పదే పదే చెబుతున్నారు. నేను ఎక్కడో చదివిన గుర్తు 'కర్మచెయ్యి ఫలితాన్ని ఆశించకు" అని. కానీ నా అనుమానం ఏమంటే అలా చెప్పిన వారు ఏ ఫలితాన్ని ఆశించకుండా యుద్ధం చేశారా? ఇలా చెప్పేవారు పరిశ్రమలు పెట్టి 'లాభాల ఫలితం" ఆశించరా! శ్రమ ద్వారా ప్రతిదీ తయారవుతుంది .అలాంటి శ్రమ చేసే వారిని కష్టం కాలంలో ఆదుకునే స్పృహ ఉండాలి కదా (మన సంఘం, కొన్ని ప్రజా సంఘాలు బాధితులను ఆదుకున్నారు. వారందరికీ అభినందనలు) ఎవరి పని

**(తరువాయి 12వ పేజీలో)**



# కరోనా కాలంలో పిల్లల చదువులు



సి.వి.కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

కరోనా వైరస్‌తో ప్రపంచం అతలాకుతలమైపోతున్నది. కోట్లాదిమంది జీవితాలు తలకిందులైపోయాయి. కరోనా ఎంత కాలం ఉంటుందో అంతుబట్టడం లేదు. సర్వం సంక్షోభంలో పడిపోయాయి. అన్నిటితోపాటు పిల్లల చదువులు కూడా సంక్షోభంలో పడ్డాయి. తల్లిదండ్రులు తమ బిడ్డల భవిష్యత్ గురించి ఆందోళన పడుతున్నారు.

## స్పష్టత లేని ప్రకటనలు

ప్రభుత్వాలు, అధికారులు, రాజకీయ నాయకులు తమకు తోచినట్లు ప్రకటనలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక రకంగానూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక రకంగానూ, రాష్ట్రస్థాయి అధికారులు ఒక రకంగానూ, జిల్లా అధికారులు మరో రకంగానూ ప్రకటిస్తున్నారు. అందువల్ల ఒక గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొంత స్పష్టత ఇచ్చింది కాని సమస్య ఏమిటంటే ఇది సాధ్యమేనా అని.



## అనేక సందేహాలు

పిల్లలకు ఆన్‌లైన్ చదువులు వంటబడతాయా? అందరికీ అందుబాటులోకి వచ్చేది ఎలా? ప్రభుత్వ స్కూళ్లు, ప్రైవేట్ స్కూళ్లు చిన్న స్కూళ్లు, పెద్ద స్కూళ్లు, కార్పోరేట్ సంస్థలు వీటి నిర్వహణా పద్ధతులు ఎలా ఉంటాయి. ఉపాధి పోయి ఆదాయాలు లేని సమయంలో ఫీజులు ఎలా కట్టాలి? బడి నిర్వహణ క్లాస్‌రూం బోధన లేదు గాబట్టి మునుపటి ఫీజులే ఉంటాయా? తగ్గిస్తారా?

అన్ని వయస్సులవారికీ, అన్ని క్లాసులకు సాధ్యమేనా? చదవడం, రాయడం రాని చిన్న పిల్లలకు ఎలా నేర్పిస్తారు? బేసిక్స్‌రాని ప్రాథమిక తరగతుల పిల్లలకు ఏమి చెబుతారు. ఇంట్లో చదువుకున్న వారు ఎవరూ లేని పిల్లలకు ఎవరు సహకరిస్తారు?

అన్‌లైన్లో ఏ వయస్సు పిల్లలు ఎంతసేపు ఉండగలరు. ఆరోగ్యాల మీద దుష్ప్రభావం ఉండదా? బయట ఎగరకుండా, తిరక్కుండా, ఇతర పిల్లలతో కలవకుండా మాట్లాడ కుండా ఉంటే పిల్లల్లో ఎలాంటి మార్పులు వస్తాయి?

ఇప్పటికే టీవీ, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్‌ల వల్ల పిల్లల మనస్సుల్లో చెడుముద్రలు పడ్డాయంటున్నారు. సృజనాత్మకత, సొంత ఆలోచనలు తగ్గి కేవలం ప్రేక్షకుల్లా మారిపోతున్నారంటున్నారు. మనషుల మధ్య బంధాలు తగ్గిపోయాయంటున్నారు. మనుషులు ఒంటరులయ్యారని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. అనేక మానసిక సమస్యలతో బాధపడేవారు ఎక్కువయ్యారంటున్నారు. ఏది ఎంత నిజం? ఈ వ్యాపార ప్రపంచంలో అబద్దమే నిజంగా, బలమే జ్ఞానంగా, చలామణి అవుతున్న కాలంలో ఉన్నాం. నిజమేదో తెలుసుకోవాలంటే కొంత ఇంగితజ్ఞానం కూడా ఉపయోగించాలి.

## కొన్ని వాస్తవాలు

ఆన్‌లైన్ చదువులు, ఆన్‌లైన్ పరీక్షలు, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు, ఆన్‌లైన్ సెలక్షన్లు చాలా రోజుల నుండి జరుగుతూనే వున్నాయి. ఆన్‌లైన్ చదువులు లేకపోయినా చాలామంది విద్యార్థులు మేధావులు, వ్యాపారులు, గృహిణులు, సెల్‌ఫోన్ వినియోగదారులు ఇంటర్నెట్‌తో కనెక్టు అయి ఉన్నారు. చాలా సంస్థలు ఆన్‌లైన్‌లో కాన్ఫరెన్స్‌లు, చర్చలు జరుపతూ ఉన్నాయి.

గూగుల్, వికీపీడీయాల ద్వారా ప్రతి ఒక్కరూ చాలా విషయాలు తెలుసుకొంటున్నారు. ఇంటర్ నుండి ఆన్‌లైన్ బోధన సాధ్యంగా వచ్చు. కరోనా సంక్షోభం అనంతరం కూడా అది కొనసాగ వచ్చుకూడా. అవసరమున్నవాళ్ళు ఎప్పుడైనా కాలేజీలకు వెళ్లి తమ సందేహాలు తీర్చుకొంటూ ఇంటివద్ద స్నేహితులతో కలిసి చదువులు కొనసాగించే పరిస్థితులు రావచ్చు. అయితే లక్షలాది మందికి ఉద్యోగాలు పోతే ఎలా అనే సందేహాలు రావచ్చు. ఇప్పటికే చాలామందికి ఉద్యోగాలు పోయాయి. పరిస్థితులు మారినప్పుడు పాతవృత్తులు పోయి కొత్త వృత్తులు వస్తూనే వుంటాయి. కంప్యూటర్లు వచ్చిన కొత్తల్లో ఉద్యోగాలు పోతాయని ఆందోళనలు చేయలేదా? కాబట్టి వచ్చే మార్పులు ఆపలేం. ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే ఈ ప్రభుత్వాలు బాధ్యత వహించటం లేదు. మన నాయకులకు జవాబుదారీతనం లేదు. పోరాడితేగాని ఏదీ రాదు. ఇందుకోసం ఆందోళన చేయాల్సిందే.

హైస్కూలు చదువులు, ఎలిమెంటరీ స్కూలు చదువులు

ఆన్‌లైన్‌లో సాధ్యపడకపోవచ్చు. తల్లిదండ్రులు, ఇంట్లో పెద్ద పిల్లలు ఉపాధ్యాయులుగా మారాల్సి రావచ్చు. అయితే పరీక్షలు, పాసు, ఫెయిలు, మెరిట్ ఎలా నిర్ధారించాలని చాలామందికి సందేహాలు రావచ్చు. ఇప్పుడు జరిగే పరీక్షలు పాసులు, ఫెయిలు ఏదో ఒక కార్యక్రమం జరుగుతూ ఉందని చెప్పుకోవడానికే గాని ప్రయోజనకరంగా జరగడం లేదని మనకు తెలుసు. ఇంటర్‌లో చేరడానికి ఒక పరీక్ష వుంటే సరిపోవచ్చు.

అయితే ఒక ప్రమాదం ఉంది. పిల్లలు ఎలా నేర్చుకొంటారో అవగాహన లేని వాళ్లు ఇంటిని బడిగా మార్చి పిల్లల మీద వత్తిడి పెంచితే ప్రమాదం. బడిలో వత్తిడిని పిల్లలు ఇంటికి వచ్చి తగ్గించుకొంటారు. ఇంట్లోనే చదువుల వత్తిడి ఎక్కువైతే పిల్లలు ఎక్కడికి పోతారు?

మేధావులు, పిల్లల మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు, విద్యావంతులు ఒక చోట కూర్చుని సుదీర్ఘంగా ఆలోచించాలి. ప్రస్తుత పరిస్థితుల కనుగుణంగా ఏమి చేయవచ్చో ప్రభుత్వాలకు సలహాలివ్వాలి.

### ప్రస్తుతం మన కర్తవ్యం

ప్రస్తుతం మనం దేనిగురించి ఆలోచించాలి. దేనికెంత ప్రాధాన్యత ఇవ్వాలి. మనుషుల ప్రాణాలకే ముప్పు ఏర్పడిన ఈ సమయంలో బ్రతకడమే కష్టమైనప్పుడు ఈ సంగతుల గురించి ఆలోచించ కుండా పిల్లల చదువుల గురించి ఇంతగా తలలు బద్దలు కొట్టుకోవాలా? ఒక ఏడాది నష్టపోతే ఏమవుతుంది? అంత కొంపలు మునిగిపోవుగదా? అనేది కొందరి అభిప్రాయం.

డిగ్రీలకు, కొన్ని రకాల కోర్సులకు ఆన్‌లైన్‌లో సరిపోతాయి. కాని చాలా వృత్తిపనులు ప్రాక్టికల్‌గా నేర్చుకోవాలి. ప్రత్యక్షంగా అందరితో కలిసి చేసి చూడాలి. నైపుణ్యం సంపాదించాలి.

ఎవరెన్ని చెప్పినా ప్రైవేట్ స్కూళ్లు వాటి పని అవి చేసుకొని పోతూనే ఉన్నాయి. ప్రభుత్వం తను చేసేదేదో తానూ చేసుకొని పోతూ ఉంది. ఏమీ చేయకున్నా చేస్తున్నట్లే అర్థం చేసుకోవాలి.

ప్రభుత్వ టీచర్లు కూడా ఆన్‌లైన్ క్లాసులు చెప్పడానికి సిద్ధం గావడం మంచిది. ముందు పిల్లలకు పాఠ్యపుస్తకాలు అందిస్తే వాళ్లు ఏమి చదవాలో తెలుసుకొంటారు. తల్లిదండ్రులకు అర్థ మవుతుంది. పిల్లలకు కావలసిన పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం దగ్గర అందుబాటులో ఉన్నాయా? లేవా? లేకపోతే ఏమి చేయాలి? ప్రైవేట్ స్కూళ్లతో పోటీపడలేక ప్రభుత్వమే చేతులెత్తేసే పరిస్థితి రావచ్చు. విద్యా సంవత్సరమే రద్దు చేయడం సాధ్యంగాక కొనసాగించడమూ సాధ్యంగాక ఏడాదంతా గందరగోళమే కొన సాగవచ్చు.

ఇప్పటివరకూ ఏదీ సవ్యంగా జరగలేదు గదా! కాబట్టి జరుగుతున్న విషయాలు ప్రతి ఒక్కరూ గమనిస్తూ ఎవరి జాగ్రత్తలో వారు ఉండడం అవసరం. ☯

(7వ పేజీ తరువాయి)

కానీ ప్రయత్న పూర్వకంగా కృషి చేస్తే చాలా వరకు తగ్గించవచ్చు. ఈ పని మేము చెయ్యగలిగాము.

మరొక సమస్య ఆన్‌లైన్ క్లాసుల్లో ప్రత్యక్షంగా ఉపాధ్యాయులకు ప్రమేయం లేకపోవడం. సందేహాలు తీర్చడానికి, ప్రోత్సహించడానికి, పిల్లల్ని ఎప్పటికప్పుడు అంచనా వెయ్యడానికి టీచర్లు పిల్లలతో నిత్యం సంబంధాలు కల్గివుండేలా ఏర్పాటు చేశాం. లేకపోతే మా పాఠాలు నిస్సారంగా వుండిపోయేవి. ఉపాధ్యాయుడు బడిలేకున్నా తన పిల్లలకు అందుబాటులో వున్నాడు. ఇలా టీచర్లు కూడా చదువుల్లో గతంలోలాగే నిమగ్నమయి వున్నారు. పాఠాలు ఆన్‌లైన్‌లో జరిగినా తమటీచర్లే పిల్లలకు వివరణ ఇస్తున్నారు, సహకరిస్తున్నారు.

వాస్తవానికి డిజిటల్ విద్య విద్యార్థుల్ని విడదీస్తుంది. అసమానతలు కొత్తవి సృష్టిస్తుంది. మేము దీనికి భిన్నంగా సాంకేతిక విజ్ఞానాన్ని సమానత్వం కోసం వాడుకొంటున్నాం. ఇప్పుడు మా రాష్ట్రంలో అందరికీ ఒకే విధమైన పాఠాలు చెపుతున్నాం. ఒక్కొక్కరికి వారి స్తోమతను బట్టి ఒక్కోరకమైన పాఠాలు లేవు. పాఠాల్ని యాప్‌ల ద్వారా వినే అవకాశమే గాదు యూట్యూబ్‌ల ద్వారా మళ్ళీ మళ్ళీ చూచుకొనే అవకాశం కూడా వుంది. దీనివల్ల ఒకేపాఠాన్ని ఎన్నిసార్లయినా చూడొచ్చు.

### ప్రజాస్వామిక విద్యా సంస్కృతి

ఇప్పుడు కేరళలో కొత్త సంస్కృతి వచ్చింది. ఇంటిలో పాఠాల్ని ఇంటిల్లిపాదీ చూస్తున్నారు. కేరళ తల్లిదండ్రులు విద్యావంతులు, గతంలోలాగా ఇప్పుడు బడి తన పాఠాలు తాను తరగతి గదిలో చెప్పుకొనేదిగాదు. తల్లిదండ్రుల ముందు, వారితో కలిపి పిల్లలు పాఠాలు వింటున్నారు. ఇది ఇంటిలోనే నూతన చదువుల సంస్కృతికి శ్రీకారం చుట్టింది. ప్రజల భాగస్వామ్యం ఇప్పటిదాకా పాఠశాల నిర్వాహణ అభివృద్ధికి పరిమితంగా వుండేది. ఇప్పుడు అకడమిక్ వ్యవహారంలో కూడా వీళ్ళ జోక్యం మొదలైంది. టీచర్లకూ తల్లిదండ్రులకూ కూడా ఒక అనుబంధం ఏర్పండింది. ఇదొక గొప్ప అనుభవం. గొప్ప అవకాశం.

కేరళకు కొన్ని అవకాశాలున్నాయి. వీటిలో మొదటిది సమాజం. కేరళ సమాజం చదువుకొన్న సమాజం. విద్యావంతులు కాని తల్లిదండ్రులు మా రాష్ట్రంలోలేరు. మా పంచాయితీలు, సహకార వ్యవస్థలు బలమైనవి. వీటికి మొదటి నుంచీ స్థానిక పాఠశాలతో గట్టి అనుబంధం వుంది. మా బడి ఒంటరిది గాదు. ఇక ప్రాథమిక దశనుంచి పాఠశాలల్లో డిజిటల్ క్లాసులు చెప్పుకొనే సదుపాయాలు ఎప్పటి నుంచో మాకు వున్నాయి. పిల్లలకు వాటితో పరిచయం అనుభవం వున్నాయి. ఈ విధానాన్ని మేము చాలాకాలంగా సమర్థవంతంగా వాడుకొంటున్నాము. ఇప్పుడిది మాకు బాగా తోడ్పడింది.

మా ప్రయత్నం అన్ని వర్గాల పిల్లల్ని ఒకేస్థాయికి చేరుస్తోంది. ఒక ఉమ్మడి విద్యా, బోధన ఆవిష్కృతమమవుతోంది. పేదలూ, ధనికులూ చదువు వద్ద ఒకటవుతున్నారు. ఇదో కొత్త అనుభవం. ప్రజాస్వామిక విద్యానుభవం, విద్యను ప్రజాస్వామీకరించడమంటే ఇదే. అయితే బలమైన ప్రభుత్వ విద్య వున్నప్పుడే ఇదంతా సాధ్యం. అసలు ప్రభుత్వ విద్య మాత్రమే ఇంత కట్టుదిట్టంగా, ఇంత కింది స్థాయినుంచి, దూరదృష్టితో ఇలాంటివి చెయ్యగలదు. ఇది మా ప్రభుత్వ విద్యావస్థ గొప్పదనం కూడా! ☯

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : సెప్టెంబర్‌లో పదవీ విరమణ చేయబోతున్న ఉపాధ్యాయుడు రూ. 398/-ల వేతనంపై పనిచేశారు. వారికి ప్రస్తుత వేతనంపై పెన్షన్ చేసి తదుపరి నోషనల్ ఇంక్రిమెంట్‌తో చేయాలా? లేదా ఒకేసారి చేయవచ్చునా?

**– సిహెచ్.వి.కె.రాజు, రాజమండ్రి**

**జవాబు : ఒకేసారి చేసుకోవచ్చు. నోషనల్ ఇంక్రిమెంట్లు కలిపిన వేతనంతో పెన్షన్, ప్రస్తుత వేతనంతో గ్రాట్యుటీ మంజూరు చేసి పంపుకోవచ్చు.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయిని అక్టోబర్ నుండి ప్రసూతి సెలవులో వుండి మార్చిలో తిరిగి విధులలో చేరారు. ఆమె ఇంక్రి మెంట్ డిసెంబర్, కాని మార్చిలో మంజూరు చేశారు. సరియైనదేనా?

**– ఎమ్.సాంబశివరాఉ**

**జవాబు : ప్రసూతి సెలవు మధ్యలో ఇంక్రిమెంట్ తేదీ ఉన్నచో ఇంక్రి మెంట్ తేదీనుండే ఇంక్రిమెంట్ మంజూరు చేస్తూ ఆర్థిక లాభం మాత్రం విధులలో చేరిన తేదీనుండి యిస్తారు.**

**ప్రశ్న** : స్కూల్ అసిస్టెంట్‌కు ఇ.హెచ్.ఎస్. క్రింద ఎంత మినహాయింపు చేయాలి?

**– పి.సూర్యనారాయణ, చిత్తూరు**

**జవాబు : 13000-40270 నుండి 28940-78910 వేతన స్కేలు పొందుతున్న వారు 225/-లు, వేతన స్కేలు 29760- 80930 మరియు ఆపైన పొందుతున్న ఉద్యోగులు 300/-లు ఉద్యోగుల ఆరోగ్య పథకము క్రింద మినహాయింపు చేయవలసి ఉంటుంది.**

**ప్రశ్న** : మార్చిలో ఉద్యోగ విరమణ చేసిన వారికి జి.ఐ.ఎస్. లెక్కింపు పట్టికలు విడుదల చేసారా?

**– శ్రీమన్నారాయణ, కోడూరు**

**జవాబు : ఇంకా విడుదల కాలేదు.**

**ప్రశ్న** : సర్వీస్ వెరిఫికేషన్ ఎస్.ఆర్.లో ఎప్పుడు నమోదు చేయాలి? **– జి.వి. భవాని, అనంతపురం**

**జవాబు : ఆర్థిక శాఖ మెమో నం. 8388/515....; తేది. 20.01. 2012 ప్రకారం ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో సేవా పుస్తకాలలో సర్వీస్ వెరిఫికేషన్ నమోదు చేయవలసి వుంటుంది.**

**ప్రశ్న** : కరోనా కారణంగా మార్చి, ఏప్రిల్ మాసాలలో నిలుపుదల చేసిన సగం జీతాలు ఎప్పుడు చెల్లిస్తారు?

**– బి.పి.ఎస్.మూర్తి, శ్రీకాకుళం**

**జవాబు : ఇప్పటికే ఈ విషయంలో జెఏసి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ప్రభుత్వం నుండి స్పందన లేదు.**

**ప్రశ్న** : పితృత్వ సెలవు అనంతరం సి.ఎల్. పెట్టుకోవచ్చా?

**– ఎస్.ఎస్.వర్మ, అమలాపురం**

**జవాబు : మెమో నం. 1082740... ఆర్థిక శాఖ; తేది. 02.05.2020 ప్రకారం పితృత్వ సెలవుతో సి.ఎల్. లేదా ఆప్షనల్ సెలవు కలిపి వినియోగించుకోరాదు. అర్థజీతపు సెలవు లేదా సంపాదిత సెలవు పెట్టుకోవచ్చు.**

**ప్రశ్న** : డిపార్ట్‌మెంట్ పరీక్షలలో మైనస్ మార్కులు ఉన్నాయా? తొలగించారా?

**– శేషసాయి, నెల్లూరు**

**జవాబు : ఉన్నాయి. మైనస్ మార్కులు తొలగించమని యుటియఫ్, పిడిఎఫ్ ఎమ్మెల్సీల తరపున ప్రాతినిధ్యం చేయటం జరిగింది.**

**ప్రశ్న** : నా అర్ధజీతపు సెలవు ఖాతాలో గతంలో పనిచేసిన పాఠశాలలో ఒక సంవత్సరానికి పొరపాటున జమ కాలేదు. ఇప్పుడు వాటిని ఎవరు జమ చేయాలి?

**– పి.దేవదానం, గుంటూరు**

**జవాబు : ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (మీరు ఉన్నత పాఠశాల అయితే) ఆ సెలవు ఖాతాను అప్‌డేట్ చేయవలసి వుంటుంది.**

**ప్రశ్న** : నేను 24 సం॥ల స్కేలు తీసుకున్న తర్వాత పదోన్నతి పొంది మరల తిరిగి ఎస్.జి.టి.గా రివర్షన్ తీసుకున్నాను. నాకు ఇచ్చిన 12,18,24 సం॥ల స్కేళ్ళు రికవరి కట్టమని ఎస్.టి.ఓ.గారు లెటర్ పెట్టారు. సరియైనదేనా?

**– కె.జగన్మోహన్, భీమునిపట్నం**

**జవాబు : సరియైనది కాదు. ఆర్థికశాఖ మెమో నం. 216-ఎ/2/ ఎ2....; తేదీ. 23.03.2017 ప్రకారము ప్రమోషన్‌కి ముందు పొందిన ఎ.ఎ.ఎస్. స్కేళ్ళను రికవరీ చేయకూడదు. భవిష్యత్తులో ఎలాంటి స్కేళ్ళు మంజూరు చేయబడవు.**

## సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"**కు పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

(8వ పేజీ తరువాయి)

వారే చేయాలి అని చెప్పడం ద్వారా దోచుకునేవాడు దోచుకుంటూనే ఉండాలి. దోపిడీకి గురయ్యే వారు ప్రశ్నించకుండా ఇది నా ఖర్మ అనుకోమని అంతర్లీనంగా ఉన్న అత్యంత ప్రమాదకరమైన నినాదం అనిపిస్తూ ఉంది. మీరు ఆలోచించండి.

**పరిశోధనలు**

ప్రకృతి విసిరిన సవాలును ఎదుర్కొనలేక భావాలు భయపడి పారిపోయి తలుపులు మూసుకుంటే, సైన్స్ ఆ సవాలును స్వీకరించి మానవ జాతిని కాపాడే దానికోసం సేవ చేస్తోంది. పరిశోధనలు చేసి ఆ సవాలును తిప్పికొట్టి మానవజాతిని సంరక్షిస్తుంది. కానీ గమ్మత్తయిన అంశమేమంటే కరోనా గురించి అప్పుడు ఎప్పుడో చెప్పారు, ఫలానా గ్రంథంలో ఉంది. నివారణ కోసం మావద్ద తంత్రం ఉందని చెప్పేవారు ఈ మధ్య కాలంలో ఎక్కువ అయ్యారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడల్లా దీని గురించి మా గ్రంథాల్లో ఉన్నాయి అని కబుర్లు చెబుతున్నారు. నేను ఇటువంటి వారిని అడిగే ఒక ప్రశ్న ఏమంటే "కరోనా బాధితులు భారతదేశంలో ప్రస్తుతం పది లక్షలకు పైగా ఉన్నారు. వీరు ఉన్న ఐసోలేషన్ కేంద్రాలకు వెళ్లి మీరు చెబుతున్న పరిష్కార మార్గాలు వారి మీద ప్రయోగించి తగ్గించవచ్చు కదా! ఎవరు మిమ్ములను ఆపారు?. ఎందుకు కబుర్లతో కాలక్షేపం చేసి అశాస్త్రీయ అంశాలను ప్రచారం చేస్తున్నారు .ఏమి ప్రయోజనాన్ని ఆశించి ఇలా చేస్తున్నారు. కానీ శాస్త్రవేత్తల కృషి వల్ల ఐ.సి.ఎం.ఆర్ ఆగస్టు నాటికి వైరస్ టీకా వస్తుందని ప్రకటించింది. సైన్స్ మానవాభివృద్ధి కృషి చేస్తూనే ఉంది. ఈ రోజు మానవుడు రోగాల నుంచి నివారణ ఐనా, ఆహారాన్ని, రవాణా సదుపాయాలను, ప్రకృతి వింతలు, వేల కాంతి సంవత్సర కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖగోళ అద్భుతాలను తెలుసుకోవాలన్నా, మానవ జీవనం సుఖ వంతంగా నడుస్తుందన్నా కారణం సైన్స్ కదా. కానీ మా తాతలు నేతులు తాగారు ,అనే చందాన నిరంతరం అంధ విశ్వాసాలను ప్రచారం చేస్తూ ఊహలతో, అభూత కల్పనలతో, అద్భుత ప్రకటనతో కరోనాను కట్టడి అవుతుం దని ప్రచారం చేసే వారికి విలువ ఇవ్వడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. కంటికి కనపడుతూ ఉన్నా సైన్స్ ఫలాల్ని అనుభవిస్తూ కూడా సైన్స్ కంటే సూడో సైన్స్ ని ప్రచారం చేస్తున్న వారి పట్లజాగురతతో ఉండాలి.

**కరోనా వైరస్ – చైనా వైరస్ అని...**

చైనా ల్యాబ్ లో తయారయిందని, చైనా ప్రపంచం మీద పెత్తనం చేయడానికి బయో వెపన్ గా కరోనా ని తయారు చేసిందని చర్చ జరుగుతోంది .దీనిపై చైనా వివరణ ఇస్తూ" చైనా లో ఉన్న వైరస్ ల్యాబ్ లో చైనా శాస్త్రవేత్తలే కాదు, ఫ్రెంచిశాస్త్రవేత్తలు కలిసి పని పనిచేస్తున్నామని, ఈ శాస్త్రవేత్తలకు ఫ్రాన్స్ ట్రైనింగ్ ఇచ్చిందని తెలిపింది. అలాగే కరోనా ల్యాబ్‌లో తయారు కాలేదని ఇలాంటి వాదనలు నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి" చేసింది .అయినా మీడియాలో చైనా వైరస్ అని ప్రచారం చేస్తున్నారు. నిజంగానే చైనా ఈ వైరస్ ల్యాబ్ లో తయారుచేస్తే, భవిష్యత్తులో ఈ అంశం నిరూపణ అయితే చైనా క్షమించరాని నేరం చేసినట్లు భావించాల్సిందే .ప్రపంచం యావత్తూ ఆ దేశాన్ని దోషిగా నిలబెట్టి వలసిందే. కానీ ప్రపంచ చరిత్రను గమనిస్తే ప్రపంచం మీద పెత్తనం కోసం, వనరుల స్వాధీనం కోసం, ఇరాక్ యుద్ధం నుండి ఆఫ్ఘనిస్తాన్ తాలిబాన్ ను తయారు చేసిన దగ్గర నుండి, ఇజ్రాయిల్‌తో పాలస్తీనా మీద దాడి చేయించడం కానివ్వండి, పాకిస్తాన్‌కి ఆయుధాన్ని ఇచ్చి భారత్ సరిహద్దుల వద్ద యుద్ధాలు సృష్టించే పనిచేయటం కానివ్వండి, ప్రపంచంలో ఏ యుద్ధం జరిగినా దాని వెనుక ఉన్నది అమెరికానే కదా. ప్రమాదకరమైన హెచ్ఐవి లాంటి వైరస్ను సృష్టించి ఈ ప్రపంచం మీదకి వదిలి, దాని నివారణకు టీకాను తయారు చేయకపోగా, జాగ్రత్త కోసం రకరకాల పద్ధతులు ప్రవేశపెట్టి, వ్యాపారం చేసి లబ్ది పొందిన చరిత్ర ఎవరిది? 25 సంవత్సరాల పాటు వియత్నాం మీద యుద్ధం చేసి ,ఆదేశంని ధ్వంసం చేసిందెవరు. లాటిన్ అమెరికా దేశాల్లో స్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడకుండా కీలుబొమ్మ ప్రభుత్వంలని ఏర్పడే టట్లు ప్రోత్సహిస్తున్నది ఎవరు. ఇంత ఘనమైన చరిత్ర ఉన్న అమెరికా చేస్తున్నటువంటి వాదనలో వాస్తవం ఎంత? దొంగే దొంగ దొంగ అని అరిచ్చినట్లులేదా. లేక లాభాల వేటలో ప్రజల ప్రాణాలను తృణప్రాయంగా బలి చేసే అమెరికా విష కౌగిలి లోకి మనం జారిపోతున్నామా?

**కదిలి పని చేస్తేనే .....**

కరోనాకు ముందు భారతదేశం ఆర్థిక మాంద్యంలోకి వెళ్ళి పోయింది. కరోనా వల్ల మరింత వేగంగా ఆర్థికమాంద్యం ఆవరించింది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 12 కోట్ల మంది ప్రజలు వలస కార్మికులు గా ఉన్నారు. వీరే కాకుండా ఆర్థిక మాంద్యం వల్ల, కరోనావల్ల కొన్ని లక్షల మంది ఉద్యోగాలు కోల్పోతున్నారు. రోజువారి పని దొరకక ఇబ్బంది పడుతున్న ప్రజలు కొన్ని కోట్ల మంది ఉన్నారు. ఆర్థిక మాంద్యం నుంచి దేశంబయట పడాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. కానీ ఉన్న పరిస్థితుల్లో ప్రజల కొనుగోలు శక్తి మరింత అధ్వానంగా పడిపోయింది. కానీ దీనికి భిన్నంగా కార్పొరేట్లకు రాయితీలా ఇవ్వడం దేనికి సంకేతం. కార్పొరేట్ శక్తులు ప్రజలు లాభాలను గడిస్తూ అదే ప్రజలకు కష్టకాలం వచ్చినప్పుడు మాకేం సంబంధం లేదని వదిలేస్తున్నాయి. అదేమని అడిగితే మా ప్రతిభ వల్లే ఇలాంటి స్థాయికి ఎదిగామని,ఇదే మా అభివృద్ధికి మూలం అని చెబుతున్నారు. అయితే 73 సంవత్సరాల భారత దేశాన్ని పరిపాలించింది ప్రతిభావంతులు కదా! ఇంకా ఏదేశంలో ఇన్ని సమస్యలు ఎందుకున్నట్లు? పని దొరక్క వలస వలసలుఎందుకు పోతున్నట్లు. గతంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు సాధించిన హక్కులు, విజయాలన్నీ కదలి పోరాటం చేయడం ద్వారానే పరిష్కారమయ్యాయి. కదిలి పనిచేయటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని అనుభవాలు చెప్తున్నా, కంటికి కనబడుతున్నా, వాస్తవాలు చూడ నిరాకరిస్తున్నారు. ప్రశ్నిస్తే తట్టుకోలేని, నిజాలను అంగీకరించని వారు, మన చుట్టూ రకరకాల రూపాల్లో సంచరిస్తున్నారు .శ్రమను గౌరవించని వారు, ఉత్పత్తి రంగంలో పని చేయని వారు, ఉత్పత్తిలో సింహభాగం స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేసేవారు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. అందుకే ఒక తత్వ శాస్త్ర వేత్త చెప్పినట్టు" ఏ నినాదం వెనుక ఎవరి ప్రయోజనం ఉంటుందో తెలుసుకోనంత కాలం ప్రజలు నిరంతరం మోసపోతూనే ఉంటారు "అనే విషయాన్ని నిరంతరం గుర్తు తెచ్చుకోవాలి. ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రములో తాజాగా జరుగుతున్న రాజకీయ, ఆర్థిక, విద్యారంగ పరిణామాలు నిశితంగా పరిశీలించి ఒక అభిప్రాయానికి రావాలి. కదిలి పని చేయడమే సమస్యల పరిష్కారానికి కీలకమవుతుంది అని గుర్తించాలి. మనతోపాటు చుట్టూ ఉన్న ప్రజలను కదిలించే సామాజిక కార్యకర్తగా మనం తయారు కావాలి.

ఉద్యమవార్తలు

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

శ్రీకాకుళం

## మానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన ప్రధానమైన హామీలు



**రాజాం :** సి.పి.ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించుట, సకాలంలో 11వ పిఆర్సిని అమలు చేయాలని రాజాం అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కంబాల జోగులుకి జూన్ 13న క్యాంప్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ఐఖ్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి మోహన్ రావు,రాజాం డివిజన్ అధ్యక్షులు జి చంద్రశేఖర్ నాయుడు, నాలుగు మండలాల అధ్యక్షులు కురిటి బాలమురలి కృష్ణ, డి రామారావు, డోల కృష్ణా రావు,వి సత్యం నాయుడు, యస్ సత్యనారాయణ, కె భుజంగరావు,ఎన్ శ్రీరాములు, యస్ బాబురావు, డి వెంకట్రావు, టి అరుణ్ కుమార్ మరియు పి మురళి పాల్గొన్నారు.

## నాడు – నేడు పై ప్రధానోపాధ్యాయులకు ఇచ్చిన షోకాజ్ మెమోలను వెనక్కు తీసుకోవాలి



కరోనా నేపథ్యంలో తీవ్ర ఇబ్బందులకూ, వత్తిడికీ గురౌతూ కూడా నాడు – నేడు పనులను నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రధానోపాధ్యాయులకు మరింత మానసిక ఒత్తిడికి గురిచేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి 399 మంది ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ మెమోలు జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు తెలిపారు.

ఈ విషయంపై డిఆర్ఓ బలివాడ దయానిధిని కలిసి కలెక్టర్‌కి తెలియజేయాలని కోరడం జరిగింది. అలానే డిఇఓ శ్రీమతి కుసుమ చంద్రకళని కూడా కలసి షోకాజ్ మెమోలను వెనక్కు తీసుకోవాలని, వెనక్కు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా నాడు–నేడు కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేయడానికి కూడా వెనుకాడమని చెప్పడం జరిగింది.

## ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి



శ్రీకాకుళం జిల్లాలో మెలియాపుట్టి, పాతపట్నం, సారవకోట మండలాల్లో నాడు–నేడు పనులూ "ఆదిలీలా పౌండేషన్" కు ప్రభుత్వం అప్పగించిందని ఆ సంస్థ వారు నేటి వరకు ఒక్క పాఠశాలలోనూ మనబడి నాడు–నేడు పనులు ప్రారంభించలేదని, ప్రారంభమైన రోజు నుంచి ప్రతిరోజు హాజరై పనులను పరిరక్షణ చేస్తామని, ఆ మండలాల నాడు–నేడు పాఠశాలకు హాజరు నుంచి మినహాయింపు ఇవ్వవలసినదిగా మరియు కరోనా ఉధ్రితమైన నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉన్న నందున పాఠశాలకు ఒంటిపూట నిర్వహించేందుకు అనుమతి కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కుసుమ చంద్రకళకి వినతి పత్రంను యుటిఎఫ్ జిల్లా కమిటీ పక్షాన రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అందజేశారు.

ఈ సందర్భంగా డి ఇ ఓ గారు మాట్లాడుతూ దీనిపై కమిషనర్ గారి వివరణ కోరుతానని తెలియజేశారు.

## బ్రిడ్జ్ కోర్స్ తరగతులను బహిష్కరించండి, ఫ్యాప్టో నిరసన ప్రదర్శన



కరోనా సామాజిక వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జులై 16 నుండి ప్రారంభమవుతున్న బ్రిడ్జ్ కోర్స్ తరగతులను ఉపాధ్యాయులు బహిష్కరించాలనీ ఫ్యాప్టో జిల్లా కో–కన్వీనర్, యుటియఫ్ జిల్లా

అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన సమావేశం పిలుపు నిచ్చింది. అనంతరం ప్రదర్శనగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన జరిపి కార్యాలయం వద్ద ధర్నా జరిపారు. ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ పి.ప్రభాకరరావు, సెక్రటరీ జనరల్ బి.సుభాష్ బాబు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరధర్, ఫ్యాప్టో నాయకులు ఎస్.వి. రమణ, కోత ధర్మారావు, టెంక చలపతి రావు, పేడాడ కృష్ణారావు, పేడాడ దాలినాయుడు, ఎన్.లక్ష్మణరావు, కొప్పలభానుమూర్తి, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వై.ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

## పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**విజయనగరం :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సి.పి.ఎస్. విధానం రద్దు చేసి, పాత పెన్షన్ అమలు చేయమని మరియు పి.ఆర్.సి. అమలు చేయవలెనని త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించమని కోరుతూ స్థానిక విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామిని జూన్ 13 కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రమేష్ చంద్ర పట్నాయక్, జె.ఎ.వి. ఆర్.కె. ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి సి.హెచ్. కృష్ణం నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, ఆడిట్ కమిటీ మెంబెర్ జి.వి.వి. ప్రసాద్, విజయనగరం మండల ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, సహాధ్యక్షుడు కె.రాజేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎమ్. లవకుమార్, కార్యకర్తలు సతీష్, పారినాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇచ్చిన ప్రధానమైన హామీలు నేరవేర్చాలి



**బొబ్బిలి :** యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిపియస్ రద్దు, పి.ఆర్.సి. అమలు ఈ రెండు అంశాలపై రాబోయే అసెంబ్లీ సమావేశాలలో తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బొబ్బిలి నియోజక శాసన సభ్యులు శంబంగి.వెంకట చిన అప్పలనాయుడుకి యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు విజయగౌరి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ప్రసన్న కుమార్, జిల్లా కార్యదర్శి కేశవరావు, జిల్లా నాయకులు మధుసూదనరావు, బొబ్బిలి మండల ప్రధాన కార్యదర్శి పకీరు నాయుడు, బొబ్బిలి పట్టణ శాఖ ప్రధానకార్యదర్శి చిట్టి బాబు, సహాధ్యక్షులు శారదా, మండల నాయకులు మురళి, వెంకట నాయుడు, వెంకట రమణ, కృష్ణ, కృష్ణదాసు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**గజపతినగరం:** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ మరియు పి.ఆర్.సి. అమలు చేయాలని, త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశములలో చర్చించమని కోరుతూ గజపతినగరం శాసన సభ్యులు అప్పలనరసయ్యకి యుటిఎఫ్ పక్షాన వినతి పత్రం జూన్ 13న ఇవ్వడం జరిగింది.



ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.ఆర్.సి. పట్నాయక్, జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వరరావు, రాష్ట్ర అకడమిక్ సెల్ కన్వీనర్ డి. రాము, జిల్లా కోశాధికారి సిహెచ్.భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వాసుదేవరావు, జామి ప్రధానకార్యదర్శి సిహెచ్.తిరుపతి నాయుడు, దత్తిరాజేరు మండల ప్రధానకార్యదర్శి పి. రాంప్రసాద్, గజపతినగరం ప్రధాన కార్యదర్శి అల్లుశంకరరావు, గంట్యాడ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంగాధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలి



**నెల్లిమర్ల :** ముఖ్యమంత్రి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సి.పి.యస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, ఆమేరకు రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించి సి.పి.యస్ రద్దుకు సహకరించాలని కోరుతూ నెల్లిమర్ల శాసనసభ్యులు బడుకొండ అప్పలనాయుడుకి యుటియఫ్ పక్షాన వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శులు పతివాడ త్రినాధ్, కె.ప్రసాదరావు, సూర్యారావు, నెల్లిమర్ల మండల ప్రధాన

కార్యదర్శి మీసాల రామారావు, సి.పి.యస్ కన్వీనర్ కె.శ్రీనివాస రావు, వి.సురేష్ బాబు, భోగాపురం మండల అధ్యక్షులు పి.ప్రసాద రావు, ఈ.రాములప్పడు, సోమేశ్వర రావు, వాసుదేవరావు, రమేష్ పాల్గొన్నారు.

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



**పార్వతీపురం :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయమని మరియు పి.ఆర్.సి. అమలు చేయవలెనని త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశములలో చర్చించమని కోరుతూ విజయనగరం జిల్లా పార్వతీపురం శాసనసభ్యులు అలజంగి జోగారావుకి జూన్ 13 యుటిఎఫ్ పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీ మోహన్, జిల్లా కార్యదర్శులు కె.భాస్కరరావు, కె.మురళి, ఏ.కృపా నంద్, జిల్లా సి.పి.ఎస్.కో-కన్వీనర్ టి.శ్రీను, పార్వతీపురం పట్టణం, రూరల్, గరుగుబిల్లి, కొమరాడ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి



**శృంగవరపుకోట :** శృంగవరపుకోట శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావుని నియోజక వర్గంలో ఉన్న మండలాల యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, యుటియఫ్ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వరరావు ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉద్యోగుల కోసం ఇచ్చిన ప్రధానమైన హామీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు మరియు పి.ఆర్.సి. అమలు గురించి వచ్చే శాసనసభ సమావేశాలలో తెలియ పరిచి సాధ్యమైనంత త్వరగా సి.పి.ఎస్. రద్దుకై చర్యలు తీసుకొన వలసినదిగా కోరడమైనది.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు పార్వతి గారు, యుటిఎఫ్ వేపాడ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇమంది. జగదీష్, రావాడ రామ సత్యం , యు టి ఎఫ్ .ఎల్ కోట అధ్యక్షురాలు బి దేవుడమ్మ, యుటిఎఫ్ కొత్తవలస అధ్యక్షురాలు నిర్మలా దేవి, టి.వినోద్, జామి యుటియఫ్ ప్రధానకార్యదర్శి సిహెచ్.తిరుపతి నాయుడు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### జి.ఓ.342 అమలు చేయాలి



**పార్వతీపురం :** జి.ఓ.3 రద్దుపై ప్రభుత్వం వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని, ఎస్.సి, ఎస్.టి. అభ్యర్థులకు పూర్తి జీత భత్యాలతో ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తున్న జి.ఓ. 342 కొనసాగిం చాలని, టి.ఏ.సి. తీర్మానాన్ని చట్టం చేయాలని, గిరిజన ప్రాంతంలో ఉన్న అన్ని రకాల ఉద్యోగ అవకాశాలను స్థానిక గిరిజన అభ్యర్థుల తోనే భర్తీ చేయాలనే డిమాండ్లతో రాష్ట్రంలోని అన్ని ఐటిడిఏ ఎదుట ధర్నా చేయాలని యుటిఎఫ్ నిర్ణయం మేరకు జులై 13వ తేదీన పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.ఏ.వి.ఆర్.కె. ఈశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీ మోహనరావు, టి.రమేష్, జిల్లా సహాధ్యక్షులు బి.విజయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ కె విజయగౌరి, జిల్లా కార్యదర్శులు కూర్మారావు, కె. మురళి గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాంతారాం, శ్రీనివాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి శ్రీరామమూర్తి, నిమ్మక శ్రీరాములు, మధు, వెంకటనాయుడు, ఏజన్సీ మండలాల భాద్యులు మొత్తం 53 మంది పాల్గొన్నారు నిరసన కార్యక్రమం అనంతరం ఐ.టి.డి.ఏ మేనేజర్ గారికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.

విశాఖపట్నం

### పాదయాత్రలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి పి.ఆర్.సి. అమలు సి.పి.ఎస్. రద్దు గురించి

మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్.నాగమణి, జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు, జిల్లా కోశాధికారి ఎస్.కె.స్వామి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అంబేద్కర్ పాల్గొన్నారు.

### ఉద్యోగులకు ఇచ్చిన ప్రధానమైన హామీలు నేరవేర్చాలి



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబుని కలిసి పి.ఆర్.సి. అమలు సి.పి.ఎస్. రద్దు విషయమై రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించమని, సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది.

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**పాడేరు :** పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు 11వ పి.ఆర్.సి అమలు చేయాలని సి.పి.ఎస్. విధానం రద్దు పరచడానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని పాడేరు శాసన సభ్యులకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి మహేష్ గారు, కో-కన్వీనర్లు సి.హెచ్.నాగేశ్వరావు, టి. సుబ్బారావు, యస్. కన్నయ్య పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి



**పెందుర్తి :** పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ అన్నంరెడ్డి అదీప్ రాజుని కలిసి సిపిఎస్ రద్దు 11వ పిఆర్సి అమలు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాగమణి, జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు, పెందుర్తి మండల అధ్యక్షులు కె వి రమణ మూర్తి (బెనర్జీ), గౌరవ అధ్యక్షులు బి ఎర్నానాయుడు పాల్గొన్నారు.

### పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సి.పి.ఎస్. రద్దు పి.ఆర్.సి. అమలు సమస్యలపై జరగబోవు అసెంబ్లీ సమావేశంలో చర్చ చేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాల్సిందిగా విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుకి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాగమణి, జిల్లా అధ్యక్షుడు టి అప్పారావు, గౌరవాధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి ఎస్.కే. స్వామి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అంబేద్కర్ పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి



**అరకు :** ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు ఇచ్చిన హామీ సి.పి.ఎస్. విధానం రద్దు, 11వ పి.ఆర్.సి వంటి అంశాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అరకు శాసన సభ్యులకు వినతిపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ మరియు జిల్లా కార్యదర్శి కె.రఘునాథ్ సబ్ కమిటీ కన్వీనర్ టి.చిట్టిబాబు సీనియర్ నాయకులు టి.సుబ్బారావు, యం.బాబు రావులు పాల్గొన్ని వినతిపత్రాన్ని అందజేశారు.

**తూర్పుగోదావరి**

### సమస్యల పరిష్కారానికై జిల్లా శాఖ చేసిన ప్రాతినిధ్యాలు

మూడు నెలలు పెండింగ్ లో ఉన్న పి.ఎఫ్. లోన్లు, పార్ట్ ఫైనల్, ఫైనల్ పేమెంట్ల పరిష్కారానికై జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారికి ప్రాతినిధ్యం చేయడంతో సమస్య పరిష్కారమైనది.

సర్వీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, సబ్ ట్రెజరీలలో కొర్రీలు వేసిన బిల్లుల విషయంలో, ఎరియర్ బిల్లుల చెల్లింపు సందర్భంగా ఆదాయపు పన్ను మినహాయించడం వంటి వాటిపై జిల్లా ఖజానా అధికారికి ప్రాతినిధ్యం చేయడంతో సమస్యలు పరిష్కరించారు.

నాడు-నేడు పనుల విషయంలో, రాజమండ్రి రూరల్ స్కూల్ గ్రాంట్ల విడుదలకై, అమలాపురం యం.ఆర్.సి. కంప్యూటర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని, నో టీచర్ పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరుకై సమగ్ర శిక్షాభియాన్ ప్రాజెక్ట్ అధికారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

సీతానగరం యం.ఇ.ఒ., కాట్రేనికోన యం.ఇ.ఒ. (రిటైర్డ్), వి.ఆర్.పురం యం.ఇ.ఒ.గా పనిచేసిన కాలంలో స్కూల్ గ్రాంట్ల అవినీతిపై సంబంధిత అధికార్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, శిక్ష తగ్గింపు అభ్యర్థనలను త్వరితగతిన పరిష్కరించాలని ప్రాంతీయ విద్యా సంచాలకులకి ప్రాతినిధ్యం చేయడమైనది.

నాడు-నేడు పనుల ఒత్తిడిని ప్రధానోపాధ్యాయులపై తగ్గించాలని, విలీన మండలాలలో డిప్యుటేషన్ టీచర్లను నాడు-నేడు విధుల నుండి మినహాయించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, కాట్రేనికోన యం.ఇ.ఒ. (రిటైర్డ్) వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల సర్వీస్ మేటర్స్ పరిష్కారం లో అవినీతిని అరికట్టాలని, డియస్సీ 2008 నియామకాలకై, ఎస్.ఎస్.సి. పరీక్షల నిర్వాహణ, డియస్సీ 2003 ఉపాధ్యాయుల వివరాలు సమర్పణకై, ఆర్.సి.నెం.145 అనుసరించి పాఠశాలల హాజరు నుండి ఉపా ధ్యాయుల మినహాయింపునకై, ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖాధికారికి ప్రాతినిధ్యం చేయడమైనది.

నాడు-నేడు పనుల అమలులో ఎదురౌతున్న ఇబ్బందులు, సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి యం.ఎల్.సి.లు ఆర్.యస్.ఆర్., ఐవిలతో కలసి రాష్ట్ర బాధ్యులు కె.యస్.యస్.ప్రసాద్, జి.ప్రభాకర వర్మ, జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు ప్రాతినిధ్యం చేశారు. బాండ్లు, లోన్లు, మిస్సింగ్ క్రెడిట్స్ తదితర సమస్యలపై ఎపిజిఎల్.ఐ. కార్యాలయంలో ప్రాతినిధ్యం చేయడమైనది.

## సి.పి.యస్. రద్దు చేయాలని, పి.ఆర్.సి. అమలు చేయాలని ప్రజాప్రతినిధులకు వినతులు

ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపియస్ రద్దు చేయాలని, 11వ పి.ఆర్.సి. అమలు చేయాలని బడ్జెట్ సమావేశాలకు ముందు జిల్లాలోని యం.ఎల్.ఎ.లకు, యం.ఎల్.సి. లకు, మంత్రివర్యులకు వినతిపత్రాలు సమర్పించడమైనది. ప్రత్తిపాడు శాసన సభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్‌కి జిల్లా కార్యదర్శి యస్.వీరబాబు ఆధ్వర్యంలో, పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మ కాయల చినరాజప్పకి, వ్యవసాయ శాఖా మంత్రి కురసాల కన్నబాబుకి, శాసనమండల్లి ప్రతిపక్ష నాయకులు యనమల రామకృష్ణుడుకి, యం.ఎల్.సి. చిక్కాల రామచంద్రరావుకి జిల్లా బాధ్యులు చక్రవర్తి, నగేష్, గోవిందరాజులు ఆధ్వర్యంలోను, తుని శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీ దాడిశెట్టి రాజాకి జిల్లా కార్యదర్శి యువిసత్యనారాయణ ఆధ్వర్యంలోను, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల చంటిబాబుకి జిల్లా కార్యదర్శి యంవిసాయిరామ్ ఆధ్వర్యంలోను, రాజోలు శాసన సభ్యులు శ్రీ రాపాక వరప్రసాదరావు గారికి జిల్లా కార్యదర్శి కె.సురేష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలోను, పి.గన్నవరం శాసన సభ్యులు కొండేటి చిట్టిబాబుకి జిల్లా కార్యదర్శి కె.సురేష్ కుమార్ ఆధ్వర్యం లోను, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు పినిపే విశ్వరూప్‌కి జిల్లా కోశాధికారి పెంకే వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోను, ముమ్మిడివరం శాసన సభ్యులు పొన్నాడ సతీష్ కుమార్‌కి జిల్లా కార్యదర్శి టి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోను, కొత్తపేటా శాసన సభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డికి జిల్లా బాధ్యులు యస్.జ్యోతిబసు, జివిరమణ, వై.మురళిల ఆధ్వర్యంలోను, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంకి జిల్లా బాధ్యులు, జివిరమణ, వై.మురళిల ఆధ్వర్యంలోను, ఉప ముఖ్యమంత్రివర్యులు పిల్లి సుబాష్ చంద్రబోస్‌కి మరియు మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావుకి జిల్లా కార్యదర్శి పి.సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలోను, రామచంద్రపురం శాసనసభ్యులు చెల్లు బోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణకి రాష్ట్ర కౌన్సిలర్ యం.ఆర్.సి. మోహన్ ఆధ్వర్యంలోను, అనపర్తి శాసన సభ్యులు సత్తి సూర్య నారాయణ రెడ్డికి జిల్లా కార్యదర్శి ఇ.వి.ఎస్.ఎస్.ఆర్. ప్రసాదరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివినరసారెడ్డిల ఆధ్వర్యంలోను, కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డికి జిల్లా కార్యదర్శి బి.ధర్మరాజు ఆధ్వర్యంలోను, పిఠాపురం శాసన సభ్యులు పెండెం దొరబాబుకి జిల్లా బాధ్యులు పివిఎన్.గణేశ్వరరావు, సిహెచ్.సూరి బాబుల ఆధ్వర్యంలోను, రాజమండ్రి రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరికి జిల్లా కార్యదర్శి జె.రూపస్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యస్.సరోజినీదేవి ఆధ్వర్యంలోను, రాజమండ్రి సిటీ శాసబ సభ్యురాలు శ్రీమతి ఆదిరెడ్డి భవానికి జిల్లా సహాధ్యక్షురాలు శీమతి యం.విజయగౌరి, జిల్లా కార్యదర్శి జె.రూపస్ రావు ఆధ్వర్యంలోను, రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజాకి జిల్లా గౌరవాధ్యక్షులు టిజివాషింగ్టన్, యస్.టి.ఎఫ్.ఐ. జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి ఆధ్వర్యంలోను, యం.ఎల్.సి. ఐ.వెంకటేశ్వరావుకి రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ డివిరాఘవులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్.జ్యోతిబసు, టి.కామేశ్వరరావుల ఆధ్వర్యంలోను, రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి నాగులాపల్లి ధనలక్ష్మికి జిల్లా కార్యదర్శులు కె.ఆదిరెడ్డి, కె.కృష్ణల ఆధ్వర్యంలోను వినతిపత్రాల సమర్పణ జరిగింది.


ఆనపర్తి


జగ్గంపేట


కొత్తపేట


కొత్తపేట


మండపేట


ముమ్మిడివరం


పి.గన్నవరం


పెద్దాపురం


పెద్దాపురం


పిఠాపురం


ప్రత్తిపాడు


రాజానగరం



రాజోలు



రామచంద్రపురం



రామచంద్రపురం



రంపచోడవరం



రాజమండ్రి



రాజమండ్రి సిటీ

పశ్చిమగోదావరి

## సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



యు.టి.ఎఫ్. ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అయినటువంటి సిపిఎస్ ను రద్దు చేయాలని 11వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రికి భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కి, ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు ద్వారా పంపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లు సిహెచ్ పట్టాభి రామయ్య పి.ఎస్.విజయరామరాజు, భీమవరం మండల ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ఆర్.ఆర్.కె.ప్రసాద్, పాలకోడేరు, కాళ్ల, ఉండి మండలాల అధ్యక్షులు పి రమణ రాజు కె రామకృష్ణంరాజు, పి సత్యనారాయణ రాజు, కే చంద్రరావు కె రవి చంద్ర కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలి



**నల్లజర్ల :** సిపిఎస్ రద్దు చేయాలని, 11వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావుకి మెమోరాండం సమర్పించారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్సే శంకరుడు, జిల్లా కార్యదర్శి ఐ.వి.సత్యం, నల్లజర్ల మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బండి కిషోర్, ప్రత్తిపాటి మురళీధర రావు, అసోసియేట్ అధ్యక్షులు పల్లి వెంకట అప్పారావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

పశ్చిమగోదావరి జిల్లాలో దీర్ఘకాలం నుండి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యుటియఫ్ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ జిల్లా విద్యాశాఖాకి మెయిల్ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తిలు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరంకాకపోగా కొత్త సమస్యలు వస్తున్నా యన్నారు.

ఉపాధ్యాయులచే పనిచేయించుకునే చొరవ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం చూపడంలో లేదని విమర్శించారు. అన్ని సబ్జె క్టులకు, అన్ని కేటగిరీలకు మరియు ఎస్సి, ఎస్టి, దివ్యాంగుల పూర్తి సీనియార్టీ లిస్టులు విడుదల చేయాలని, ప్యానల్ నెంబరు లేని ఉపాధ్యాయులకు ప్యానల్ నంబరు కేటాయించి సీనియార్టీ లిస్టులలో చేర్చాలని, ప్రొహిబిన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యులరైజేషన్ 1998 నుండి ఆగిపోయింది. వారికి ప్రొహిబిషన్ డిక్లరేషన్, సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని అనేక మార్లు ప్రాతినిధ్యం చేయడం, పోరాటం చేయడం డిఇఓ కార్యాలయం హామీ ఇవ్వడం తప్ప ఆ సమస్యలు పరిష్కారం కాలేదు.

అదే విధంగా సమైక్యాంధ్ర ఉద్యమ కాలంలో కాంపెన్సేటరీ దినాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు ఎస్.ఆర్.లో ఎరండ్‌లీవ్ మంజూరు చేయాలని, ఇ-ఎస్ఆర్ చేసుకొనుటకు ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ. డివైఇఓ / ఎంఇఓలకు సర్క్యులర్ చేయాలని, పెండింగ్‌లో వున్న స్కావింజర్స్ జీతాలు చెల్లించాలని, ముఖ్యంగా నాడు-నేడు పనుల ఒత్తిడి తగ్గించడానికి డిఇఓగారు సర్క్యులర్ ఇచ్చినప్పటికీ ఒత్తిడి పూర్తిగా తగ్గలేదు. ఒత్తిడి తగ్గించాలని వ్యక్తిగత సమస్యలు వచ్చేసరికి వివిధ కారణాలతో సెలవుపెట్టుకుని విధులలో జాయిన్ అవడానికి జాయినింగ్ పర్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకుంటే జాయినింగ్ పర్మిషన్ ఇవ్వడంలో జాప్యం చేయడం, పెండింగ్ పదవీ విరమణ నోటీసులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం తదితర సమస్యలపై ప్రాతినిధ్యం చేసినట్లు వారు తెలిపారు.

## నాడు-నేడు పనులు



కరోనా సమయంలో నాడు-నేడు పనుల మొత్తాన్ని ప్రధానో పాధ్యాయులపై మోపడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులపై నాడు-నేడు పనుల ఒత్తిడి తగ్గించాలని మే 24వ తేదీన డిఇఓకి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. మే 26న జిల్లా కమిటీతో పాటు, జిల్లాలోని అన్ని మండల, పట్టణ కమిటీలచే విద్యాశాఖామంత్రి, పాఠశాల విద్యా కమీషనర్, జిల్లా కలెక్టర్, డిఇఓ పిఓలకు మెమోరాండాలు మెయిల్ ద్వారా పంపడం జరిగింది. మన మెమోరాండం ఆధారంగా జిల్లా కలెక్టర్ మే 30న జరిగిన నాడు-నేడు రివ్యూ మీటింగ్‌లో ప్రధానోపాధ్యా యులు పాఠశాల పరిధిలో పనుల పరిశీలన, రికార్డులు, రిజిష్టర్లు వ్రాయడానికి మాత్రమే పరిమితం చేయండని స్పష్టంగా మినిట్స్ ఇవ్వడం జరిగింది. మినిట్స్ ఇచ్చినప్పటికీ అధికారుల ఒత్తిడి అదే విధంగా ఉండడంతో జూన్ 3న డిఇఓకి కలెక్టర్ గారి మినిట్స్ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకొనవలెనని ప్రాతినిధ్యం చేయడం జరిగింది. అయినా సమస్య పరిష్కారం కాకపోవడం వలన జూన్ 8న అన్ని యం.ఇ.ఓ. కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని జూన్ 5న డిఇఓకి ధర్నా నోటీస్ ఇవ్వడం జరిగింది. అదే రోజు డిఇఓ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులతో చర్చలు జరిపి కలెక్టర్ ఇచ్చిన మినిట్స్ ఆధారంగా యం.ఇ.ఓ., యం.పి.డి.ఓ.లకు స్పష్టమైన సర్క్యులర్‌లు ఇవ్వడం జరిగింది.

కృష్ణా

## పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**మచిలీపట్నం :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు త్వరలో పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదకొండవ పిఆర్సీ ని అమలు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ రాష్ట్ర రవాణా మరియు సమాచార శాఖామాత్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని)కి జూన్ 15న ఆయన నివాసం వద్ద కలసి యు.టి.ఎఫ్.కృష్ణా జిల్లా శాఖ తరపున వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె. లెనిన్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఎ.ఉమామహేశ్వర రావు, జిల్లా నాయకులు టి.వి.రఘుకాంత్, జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజా శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహీద్, మచిలీపట్నం టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె.శ్రీనివాస రావు, కె. వేంకటేశ్వర రావు, మచిలీపట్నం ప్రధాన కార్యదర్శి జె. ప్రసాద రావు, కార్యకర్తలు శివకుమార్ తదితరులు హాజరైనారు.

## సిపిఎస్ రద్దు చేయాలి, 11వ పిఆర్సి ప్రకటించాలి



**అవనిగడ్డ :** యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాలలో సి.పి.ఎస్. రద్దు పరచి పాత పెన్షన్ అమలు, పి.ఆర్.సి. ప్రకటన గురించి అసెంబ్లీలో చర్చించాలని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుకి

ప్రాతినిధ్యం చేసిన రాష్ట్ర కౌన్సిలర్ బి.కనకారావు, అవనిగడ్డ మండల అధ్యక్షులు బి.శివరామకృష్ణ, మోపిదేవి మండల ప్రధాన కార్యదర్శి ఎన్.ఆర్.కె.వి. ప్రసాద్, సి.హెచ్.రాజగోపాలరావు, వి.బుజ్జిబాబు, బి.గోవర్ధనరావు తదితరులు మెమోరాండం అందజేశారు.

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**గుడివాడ :** ముఖ్యమంత్రి తమ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఉపాధ్యాయుల, ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సిపిఎస్ రద్దు మరియు మెరుగైన పీఆర్సి అమలు చేయమని కోరుతూ... మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని) కి యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం నేడు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు టి.సితారామయ్య, జిల్లా కార్యదర్శులు నీలం ప్రభాకర్, కె.యల్.శ్రీనాధ్ పాల్గొన్నారు.

### 11వ పిఆర్‌సిని అమలు చేయాలి



**జగ్గయ్య పేట :** సిపిఎస్ రద్దు మరియు మెరుగైన పి.ఆర్.సి. అమలు చేయమని కోరుతూ జగ్గయ్య పేట నియోజకవర్గం ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకి యుటిఎఫ్ పక్షాన వినతిపత్రం నేడు సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్స్ షేక్ దస్తగిరి, జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు , జగ్గయ్య పేట మండల ప్రతినిధులు ఎం.కృష్ణయ్య , ప్రవీణ్, పెను గంచిప్రోలు టీమ్ ప్రైమర్ గారు, వత్సవాయి టీమ్ ఏ.శ్రీను , జగ్గయ్య పేట నాయకులు పి.శ్రీనివాసరావు, ఏ.నరసింహారావు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి, పిఆర్‌సిని అమలు చేయాలి

**నందిగామ :** నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహనరావుని కలిసి సిపిఎస్ రద్దు, పి.ఆర్.సి. అమలు వెంటనే చూపించాలని కోరుతూ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మెమోరాండం ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి హరినాదరెడ్డి, జిల్లా కౌన్సిలర్ మహేశ్వర వెంకటేశ్వరావు, నందిగామ- చందర్లపాడు అధ్యక్ష-ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



### పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**నూజివీడు :** యుటియఫ్ నాయకులు నూజివీడు శాసనసభ్యులు యం.వి. ప్రతాప అప్పారావుకి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రధాన హామీ సి.పి.ఎస్.ని రద్దుచేయాలని, 11వ పి.ఆర్.సి.ని అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి. వెంకటేశ్వరరావు, జిల్లాకార్యదర్శి బి.అనురాధ, నూజివీడు మండల అధ్యక్షులు ఏ.కోటేశ్వర రావు, సి.పి.ఎస్ కో-కన్వీనర్ ఎన్. నారాయణ పాల్గొన్నారు.



### పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**పెడన :** యు.టి.ఎఫ్.రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పదకొండవ పీఆర్సీ ని అమలు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ పెడన నియోజకవర్గ శాసనసభ్యులు జోగి రమేష్ కి యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ తరపున మెమోరాండం ఇవ్వడం జరిగింది. జిల్లా అధ్యక్షులు జె.లెనిన్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఎ.ఉమామహేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిలర్ షౌకత్ హుస్సేన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహీద్, పెడన, మచిలీపట్నం, కృత్తివెన్ను మండల ప్రధాన కార్యదర్శులు టి.నాగేశ్వరరావు, జె.ప్రసాదరావు, సుబ్రహ్మణ్యేశ్వర రావు, కార్యకర్తలు కె. రంగనాథ్, సుధాకర్, ఫణి కుమార్ తదితరులు హాజరైనారు.

## ఉపాధ్యాయ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి



విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉపాధ్యాయ పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌కి జూన్ 12న కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్, విజయవాడ నగర శాఖ యుటిఎఫ్ నాయకులు కొండలరావు, లింగారెడ్డి, ఎం శ్రీనివాసరావు మరియు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావులు ప్రాతినిధ్యం చేశారు.

గుంటూరు

## సిపిఎస్ రద్దు చేయాలి, 11వ పిఆర్‌సి అమలు చేయాలి



సిపిఎస్ రద్దు చేయాలని, 11వ వేతన సంఘం సిఫార్సులు అమలు చేయాలని ప్రభుత్వ దృష్టికి తేవాలని కోరుతూ వేమూరు శాసన సభ్యులు మేరుగ నాగార్జునకు యు.టి.ఎఫ్. రాష్ట్ర సహాధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ప్రేమ్ కుమార్, నాగమల్లేశ్వరరావు మరియు ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావులు ప్రాతినిధ్యం చేశారు.

## పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

సి.పి.ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని, 11వ పి.ఆర్.సి. అమలు చేస్తామని ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని యుటియఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావుకి రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె.నాగమల్లేస్వర రావు, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, పూర్వ అధ్యక్షులు ఎండీ. గౌస్ లు కలిసి మెమోరాండం అందజేశారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



**వినుకొండ :** సిపియస్ రద్దు చేసి మరియు 11వ పి.ఆర్.సి.ని అమలు విషయం ముఖ్యమంత్రికి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ద్వారా ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ వినుకొండ ప్రాంత జిల్లా కార్యదర్శులు యమ్. రవిబాబు, ఆర్. అజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు పి. పోలయ్య, జి.నాగరాజు, సీనియర్ నాయకులు పి. ప్రభాకర రావు, జి. సాంబశివరావు, జి. నాగేంద్రుడు మరియు ప్రాంతీయ శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐ. రామిరెడ్డి, పి.శ్రీనివాసరావు, పి. రమేష్ బాబు, జి. రామారావు, డి. రవి కుమార్, పి.ఏ.జిలాని, సి.హెచ్. తిరుపతి రెడ్డి, జి. మధు మోహన్, మల్లికార్జున మెమోరాండం అందజేశారు.

## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**ఉండవల్లి :** యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సి.పి.ఎస్. రద్దు చేయాలని, పి.ఆర్.సి. అమలు చేయాలని, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉండవల్లిలోని కార్యాలయము నందు మంత్రి మోపిదేవి వెంకటరమణకి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రాజశేఖర్, జిల్లా ఆడిట్ సభ్యులు ఆంజనేయులు జిల్లా కౌన్సిలర్ అన్నపూర్ణ, కార్యకర్తలు జయశ్రీ, ప్రేమసుధారాణి, లత, కృష్ణ తదితరులు మెమోరాండం అందజేశారు.

## జాయింట్ డైరెక్టర్ మెమోరాండం



మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిఎఫ్, ఈ.ఎస్.ఆర్ తదితర అంశాలపై డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌కి యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రేమ్ కుమార్ మరియు ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావులు ప్రాతినిధ్యం చేశారు.

ప్రకాశం

## సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



**అద్దంకి :** అద్దంకి ప్రాంతీయ మండలశాఖల తరపున అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గారికిఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శాసనసభలో కృషి చేయవలసినదిగా మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రంలో యుటియఫ్ జిల్లాకార్యదర్శి యం.సర్వేశ్వరరావు, అద్దంకి మండల శాఖ గౌరవఅధ్యక్షులు ఎస్.కె.మస్తాన్వలి, జె.పంగులూరు యుటియఫ్ నాయకుల బి.వి.రత్నం, ముండ్ల మూరు మండల యుటియఫ్ అధ్యక్షులు పి.కృష్ణారావు, ప్రధానకార్యదర్శి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు, 11వ పిఆర్‌సి అమలు చేయాలి



**గిద్దలూరు :** సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయుట, పదకొండవ పిఆర్సి అమలుపై తగిన నిర్ణయాలు తీసుకుని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు చేయవలసిందిగా కోరుచూ గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు గారికి యుటిఎఫ్ గిద్దలూరు డివిజన్ సభ్యులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి రంగారెడ్డి గారు రాచర్ల గిద్దలూరు, కొమరోలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడమైనది.

## ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**కందుకూరు :** ఉద్యోగులకు ఎన్నికల హామీలు అమలు చేయాలని యుటియఫ్ కందుకూరు డివిజన్ ఆధ్వర్యంలో శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి గారికి రాష్ట్ర సంఘము పిలుపు మేరకు వినతి పత్రం అంధించుట జరిగింది.

ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు, జి.సతీష్, సీనియర్ నాయకులు ముప్పారాజు కోటేశ్వర రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఏ.పి.ఎం.ఎస్.టి.ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్.బోసు బాబు, జె.వి.వి. నాయకులు టి.వి.వి.కృష్ణకుమార్, జి.వి. మాల్యాద్రి, అలంకారం విజయకుమార్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి



**కనిగిరి :** సి.పి.ఎస్. రద్దు చేయాలని, పి.ఆర్.సి. అమలు చేయాలని ఉపాధ్యాయ బదిలీలను వెంటనే చేపట్టాలని ఈ రోజు కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ కి యుటియఫ్ కనిగిరి డివిజన్ పక్షాన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీగడ వెంకటేశ్వర రెడ్డి గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్లపు రామచంద్రారెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ షేక్ ఖాజారహంతుల్లా జిల్లా కార్యదర్శి మద్దాళి రాము ఆడిట్ కమిటి కన్వీనర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ షరీఫ్, యస్ బ్రహ్మానంద రెడ్డి, కె వెంకటేశ్వర్లు,వి వెంకటేశ్వర రెడ్డి, రమణారెడ్డి లు పాల్గొన్నారు.

## పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**మార్కాపురం :** మార్కాపురం ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, 11వ పి.ఆర్.సి. ను తక్షణమే అమలు చేయాలని ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని, నాడు నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై మార్కాపురం శాసన సభ్యులు కుందురు నాగార్జున రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓవి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి బి శ్రీరాములు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వెన్న వెంకట్ రెడ్డి జిల్లా కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్ ఎస్ కే ఎన్ కాసిం పీరా, మార్కాపురం తర్లుపాడు పెద్దారవీడు మార్కాపురం టౌన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు సీనియర్ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సకాలంలో పి.ఆర్.సి. అమలు చేయాలి



**పొదిలి :** యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జూన్ 14న పొదిలిలో ఎమ్మెల్యే కె.నాగార్జున రెడ్డికి పొదిలి ప్రాంతీయ మండలాలు (పొదిలి, కొనకనమిట్ల, మరిపూడి) ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సకాలంలో 11వ పి.ఆర్.సి.ని అమలు చేయాలని అని కోరుతూ వినతి పత్రాన్ని యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వి.ఎస్.కె. రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్ అబ్దుల్ హై, పొదిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాల కాశి రెడ్డి, చవలం వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ప్రధానకార్యదర్శి గొనే శ్రీనివాసులు, సీనియర్ కామ్రేడ్స్ పి శ్రీనివాస్ రెడ్డి, బి.కృపారావు, పి.వెంకటేశ్వర్లు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 2018 డి.యస్.సి నియామకాలు వెంటనే చేపట్టాలి



2018 డి.యస్.సి నియామకాలను గురించి గౌరవ విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ ఆదిమూలపు సురేష్ గారిని మార్కాపురంలో యు.టి.యఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి మరియు జిల్లా కార్యదర్శి బి.శ్రీరాములు మరియు 2018 డి.యస్.సి క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు 100మంది కలవడం జరిగింది. 2018 నియామకాలు వీలైనంత త్వరగా చేపట్టి ఉపాధ్యాయ ఖాళీలను వెంటనే భర్తీ చేయాల్సిన అవసరముందని కోరడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీఆదిమూలపు సురేష్ గారు ప్రభుత్వ ఎ.జి గారితో అప్పటికప్పుడు మాట్లాడటం జరిగినది. కోర్టులో న్యాయపరమైన సమస్య పరిష్కారం అయిన వెంటనే 2018 డి.యస్.సి ఎఫ్టీటి నియామకాలు పూర్తి చేస్తామని, సెలెక్టెడ్ అభ్యర్థులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు.

## నాడు – నేడు పనుల్లో ఉన్న ఇబ్బందులను తొలగించాలి

"నాడు–నేడు" పనుల్లో ఉన్న ఇబ్బందులు తొలిగించాలని, అధికారుల వత్తిడిని తగ్గించాలని యు.టి.యఫ్ జిల్లా శాఖ జాయింట్ కలెక్టర్ చేతన్‌ని కల్సి ప్రాతినిధ్యం చేయడమైనది. దీనిపై వెంటనే జె.సి గారు డి.ఇ.ఓ గార్ని పిలించి చర్చించి, తగు ఆదేశాలనిచ్చారు. ఈ సమావేశంలో జె.సి చేతన్, డి.ఇ.ఓ సుబ్బారావు, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యస్.రవి, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు పాల్గొన్నారు.

నెల్లూరు

## సిపిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



**గూడూరు :** రాష్ట్ర మరియు జిల్లా శాఖల పిలుపు మేరకు సి.పి.ఎస్. ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలని మరియు 11వ పి.ఆర్.సి.ని 01.07.2018 నుంచి అమలు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి స్థానిక గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావుకి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.సుధీర్, గూడూరు రూరల్ ప్రధాన కార్యదర్శి ఎ.రవి, గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, మనుబోలు అధ్యక్షులు బి. శ్రీనివాసులు, సైదాపురం మండలం కో–కన్వీనర్ అష్ఫక్, సీనియర్ కార్యకర్తలు నాగేశ్వరరావు, బాబ్జి, చంద్ర మోహన్, ప్రవీన్ కుమార్, లక్ష్మీ కుమార్ మొదలగు వారు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు, 11వ పిఆర్‌సి అమలు చేయాలి



**నెల్లూరు రూరల్ :** అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు, 11వ పిఆర్‌సి అమలుకు తగిన నిర్ణయాలు తీసుకొనుటకు కృషి చేయాలని నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని,

వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణ రెడ్డిని, శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యంను కలిసి వినతిపత్రం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యన్.నవ కోటేశ్వరరావు, కె.తులసీరాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. చలపతిశర్మ, జిల్లా కార్యదర్శి కె.నాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ మరియు నెల్లూరు రూరల్, టిపి గూడూరు మండల బాధ్యులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**సర్వేపల్లి :** అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు, 11వ పిఆర్‌సి అమలుకు తగిన నిర్ణయాలు తీసుకొనుటకు కృషి చేయాలని సర్వేపల్లి శాసన సభ్యులు కాకాని గోవర్ధనరెడ్డిని, సూళ్ళూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్యని కలిసి వినతిపత్రం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నవకోటేశ్వరరావు, కె.తులసీరాంబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. చలపతిశర్మ, జిల్లా కార్యదర్శి కె.నాగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ డి.గోపాల్ మరియు నెల్లూరు రూరల్, టిపి గూడూరు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



**ఉదయగిరి :** అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు, 11వ పిఆర్‌సి అమలుకు తగిన నిర్ణయాలు తీసుకొనుటకు కృషి చేయాలని ఉదయగిరి శాసన సభ్యులైన మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కె.తులసీరాంబాబు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.వీరేంద్రనాథ్ మరియు నెల్లూరు రూరల్, వెంకటాచలం మండలాల బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిత్తూరు

### 11వ పిఆర్‌సి అమలుకు సహకరించండి



**తిరుపతి రూరల్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు పరచడానికి చర్యలు తీసుకోవాలని, పదకొండవ పిఆర్సీ అమలుకు సహకరించాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని తిరుపతి రూరల్ యుటిఎఫ్ (ఉపాధ్యాయ) అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణ, నాగరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అవనిగడ్డ పద్మజ లతో కూడిన ప్రతినిధి బృందం ఆదివారం సాయంత్రం చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి లకు వినతిపత్రం సమర్పించారు.

### సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**శ్రీకాళహస్తి :** ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మరియు పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని చిత్తూరు జిల్లా యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, సహాధ్యక్షులు డి.నిర్మల, కె.ఎస్.బి.సూర్యప్రకాష్, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శులు వి.మధు, దండు రామచంద్రయ్య, దామోదరం శెట్టి మరియు శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**నగరి :** చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గం శాసన సభ్యులు ఆర్.కె.రోజా గారికి బడ్జెట్ సమావేశాల్లో సిపిఎస్‌ను రద్దు, పిఆర్‌సి అమల్లో వచ్చే విధంగా చర్చలు జరిపేందుకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి పి.ఆర్.మునితర్నం, ఆడిట్ కన్వీనర్ ఎన్.మణిగండన్, మండల ప్రధాన కార్యదర్శి జి.జనార్ధన్ తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.

## కడప

### మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మ్యానిఫెస్టోలో ఇచ్చిన సిపిఎస్ రద్దు, 11వ పిఆర్‌సి అమలు, నాలుగు విడతల డిఏ బకాయిలు తదితర సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజద్ బాషాకి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వై.మస్తానయ్య, జిల్లా కార్యదర్శి పి.మహేష్‌బాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## అప్‌గ్రేడ్ అయిన ఉర్దూ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలి

**కడప :** ముస్లిం మైనార్టీలు అధికంగా గల ప్రాంతాలలో మరియా ఇంటెన్సివ్ ప్రోగ్రాంలో భాగంగా 2017-18 విద్యా సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 220 ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను, ప్రాథమికోన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రతి పాఠశాలకు 03 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికశాఖ అనుమతి లేదని సదరు పోస్టులను మంజూరు చేయకుండా నిలుపుదల చేసిందని, వెంటనే మంజూరు చేయించి పేద మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించుటకు సహాయం అందించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ జూన్ 14న డిప్యూటీ సి.యం. అంజద్‌బాషాని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హిదయతుల్లా, ఖాన్, జబీవుల్లా, ఖాజమొహిద్దిన్, జీర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.ఎస్. రద్దు, పి.ఆర్.సి. అమలు పై చర్యలు చేపట్టాలి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు బద్వేలు యుటియఫ్ శాఖ వినతి



**బద్వేలు :** సి.పి.ఎస్. విధానాన్ని, రద్దు చేయడంతో పాటు పి.ఆర్.సి. ని అమలు చేసి ఈ బడ్జెట్ లోనే పి.ఆర్.సి. అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ బద్వేలు శాఖ ఆధ్వర్యంలో బద్వేలు నియోజకవర్గ శాశనసభ్యులు డాక్టర్.జి.వెంకట సుబ్బయ్య, శాశన మండలి సభ్యులు డి.సి.గోవిందరెడ్డి లకు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు యస్.ఓబుళ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదన విజయ కుమార్, జిల్లా కార్యదర్శి యస్.శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.గురు ప్రసాద్, టి.శివ ప్రసాద్, ట్రెజరర్ శ్రీనివాసులరెడ్డి, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి సి.కంచిరెడ్డి, ట్రెజరర్ రామచంద్రయ్య, జిల్లా కౌన్సిలర్లు పి.వి.చంద్రశేఖర్, పి.శ్రీనివాసులరెడ్డి, పి.చక్రపాణి,దస్తగిరి, కె.థామస్ ఫ్రాన్సిస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**ఆళ్లగడ్డ :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించేలా, 2018 జులై నుండి రావలసిన 11వ పిఆర్‌సి రిపోర్టును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ తాలూకా కమిటీ నాయకులు బజయ్య, రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, బాబా ఫక్రుద్దీన్, సుధాకర్ రెడ్డి, రామ పుల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కుళాయి స్వామి, నర్సిరెడ్డి, శివశంకర్, వెంకటేశ్వర్లు, కిషోర్ రామకృష్ణ, శ్రీధర్, కేశవరెడ్డి, సయ్యద్ తదితరులు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డికి వినతిపత్రం అందించారు.

## సి.పి.ఎస్. రద్దు చేయాలి పాత పెన్షన్ పునరుద్ధరించాలి



**ఆలూరు :** అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయుటకు, 11వ పి.ఆర్.సి. అమలుకు తగిన నిర్ణయాలు తీసుకొనుటకు కృషి చేయాలని మంత్రి గుమ్మనూరు జయరాంకి జూన్ 13న వినతిపత్రం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలూరు మండలం తరపున జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసిం, మండల బాధ్యులు బసవరాజు, షేక్షరావు, సభ్యులు సుధాశేఖర్, పార్థసారధి, మంగయ్య, సురేష్, మధు, ఆజాద్, రామాంజనేయులు, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**ఎమ్మిగనూర్ :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్‌సిని అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప మరియు ఎమ్మిగనూర్ డివిజన్ ప్రాంతం నందలి యుటియఫ్ నాయకులతో కలిసి ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్న కేశవరెడ్డికి వినతిపత్రం అందజేయడమైనది.



మంత్రాలయం :



సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 11వ పిఆర్‌సిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్పలు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఎం.నాగరాజు, రాఘవేంద్ర, రాజశేఖర్, గురుస్వామి, రవికుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బనగానపల్లె :



ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శులు బాబా ఫక్రుద్దీన్, సత్యప్రకాష్, నాయకులు వెంకటయ్య, నబీరసూల్, ప్రతాప్, సతీష్ పాల్గొన్నారు.

ఆదోని రూరల్ :



స్థానిక ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి హనుమంతు, కృష్ణమూర్తి, జగదీశ్వరయ్య వినతిపత్రం అందజేశారు. అదెప్ప, జీవితలు పాల్గొన్నారు.

పాణ్యం, కోడుమూరు :

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు సిపిఎస్ రద్దు, పి.ఆర్.సి. అమలు వెంటనే చేసేలా చర్యలు తీసుకొనేందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించి సహకరించాల్సిందిగా రాష్ట్ర కమిటీ తరపున పాణ్యం, కోడుమూరు మరియు కర్నూలు శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, డా॥ జె.సుధాకర్ మరియు హాఫీజ్ ఖాన్‌లకు వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది.

ప్రతినిధి బృందంలో సంఘ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి జె.సుధాకర్, జిల్లా గౌరవాధ్యక్షులు ఏ.ఎం.డి.రఫిక్, జిల్లా కోశాధికారి జి.హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎస్ .ఇబ్రహీం, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.హెచ్.చిన్న వీరారెడ్డి, రాష్ట్రకౌన్సిలర్ యు.ఆర్ .ఏ.రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.టి.తిమ్మన్న, ఎం.మారెప్ప, పి.భాస్కర్, ఎం.హనుమంతు తదితరులున్నారు.

## కడప ఆర్.జె.డి.కి జిల్లాలోని పలు విద్యారంగ సమస్యలపై యుటియఫ్ ప్రాతినిధ్యం



జిల్లాలో నాడు నేడు పనుల గురించి ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని, వారిని పర్య వేక్షణ బాధ్యతల నుంచి తప్పించాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి జె. సుధాకర్, జిల్లా సహాధ్యక్షుడు ఎస్.ఎం.జయరాజు ఆర్.జె.డి.ని డిమాండ్ చేశారు. ఒకవైపు ఆగస్టు 3 పాఠశాలలు ప్రారంభం అంటూనే మరొక వైపు విద్యార్థులను రకరకా లుగా పాఠశాలలకు రప్పించే పని అధికారులు చేస్తున్నారని వారు ఆర్.జె.డి.తో అన్నారు. చాలా మండలాలలో ఉపాధ్యా యుల సర్వీస్ రిజిస్టర్ల ను తాజా పర్చ లేదని,ఆపని వెంటనే చేసి,వాటిని ఎలెక్ట్రానిక్ సర్వీస్ రిజిస్టర్లుగా చేసే బాధ్య త మండల విద్యాధి కారులకే అప్పగించాలని వారు ఆర్.జె.డి.కి విన్నవించారు.

అనంతపురం

## ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలు అమలు చేయాలి

యుటియఫ్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు చేయాలని అనంతపురం జిల్లాలో ఒక మంత్రికి, తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు ముగ్గురు ఎమ్మెల్సీలకు ఒక ఎం .పి. కి ఒక సెక్రెటరీ, ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ గార్లకు (మెత్తంగా 15 మందికి) గౌరవనీయ ముఖ్యమంత్రికి చేర్చాలని కోరుతూ వినతిపత్రాలను ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, సకాలంలో పదకొండవ పి.ఆర్.సి.ని అమలు చేయాలని కోరడమైనది. త్వరలో జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా పై రెండు సమస్యలు పరిష్కరించడానికి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిందిగా వినతిపత్రం ఇవ్వడమైనది.

బీసీ సంక్షేమ శాఖ మంత్రి శంకర్ నారాయణకు మెమోరాండం మెయిల్ ద్వారా పంపడమైనది.

**ధర్మవరం:**



ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామి రెడ్డికి వినతి పత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, హరికృష్ణ, మల్లేష్, అమర్, నారాయణ రెడ్డి, నాగరాజులు పాల్గొన్నారు.

**అనంతపురం:**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గారికి రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, ప్రధాన కార్యదర్శి రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్,కోశాధికారి కోటేశ్వరపాప, ఆడిట్ కమిటీ కన్వీనర్ అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

**శింగనమల:**



నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గారికి మరియు ఆలూరి సాంబశివారెడ్డి గారు, సెక్రెటరీ ఏ. పీ .ఎస్. ఈ. ఆర్. ఏ.ఎం. కమిషనర్లకు రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, కోటేశ్వరపాప, లింగమయ్య, అనిల్ కుమార్‌లు వినతిపత్రాన్ని ఇవ్వడమైనది.

**రాయదుర్గం:**



రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డికి, అనంతపురం ఎం.పి. తలారి రంగయ్యలకు జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, గోపాల్, రామేశ్వర రెడ్డి, రవి కుమార్ నాయక్ ,శ్రీనివాసులు వినతిపత్రాన్ని ఇవ్వడమైనది.

**తాడిపత్రి :**



తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యేకు పెద్దారెడ్డికి జిల్లా కార్యదర్శి రఘురామయ్య, సూర్యనారాయణ, పుల్లన్న వినతి పత్రం ఇచ్చారు.

**గుంతకల్:**



గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కి జిల్లా కార్యదర్శి మోహన్ బాబు, శ్రీనివాసులు, శంకరయ్య, చౌడప్ప, మల్లికార్జున, ప్రతాప్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొని వినతి పత్రాన్ని ఇవ్వడమైనది.

**రాప్తాడు:**

రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు అందుబాటులో లేనందున ఫోనులో మాట్లాడి వినతిపత్రాన్ని మెయిల్ చేయడమైనది.

**కదిరి:**



కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే సిద్ధారెడికి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తాహెర్ వలీ లఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడమైనది.

**ఉరవకొండ:**

ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అందుబాటులో లేనందున మెయిల్ ద్వారా వినతిపత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరిలు పంపారు.

**వెన్నపూస గోపాలరెడ్డి** పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఎమ్మెల్సీ, శ్రీమతి శమంతకమణి ఎమ్మెల్సీలకు రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, నాగేంద్ర, కోటేశ్వరప్ప, లింగమయ్య, అనిల్ కుమార్‌లు వినతి పత్రం ఇవ్వడమైనది. మహమ్మద్ ఇక్బాల్ ఎమ్మెల్సీ అందుబాటులో లేనందున వినతి పత్రాన్ని మెయిల్ ద్వారా పంపడమైనది.



**మడకశిర:** యం.ఎల్.ఏ. గుండుమల తిప్పేస్వామి అందుబాటులో లేనందున జిల్లా కార్యదర్శులు మాలింగప్ప, నరసింహప్ప, భూతన్నలు వినతిపత్రాన్ని మెయిల్ ద్వారా పంపారు.

## జి.ఓ.342 అమలు చేయాలి



యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జి.ఓ.3 పునరుద్ధరణకై సుప్రీంకోర్టు రివ్యూ పిటిషన్ వేయుటకు, జి.ఓ.342లోని ఎస్.సి, ఎస్.టి ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలను పరిరక్షించమని కోరుతూ ముఖ్యమంత్రికి రాసిన వినతి పత్రాన్ని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రెడ్డికి ఇవ్వడమైనది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి.రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ జిలాన్, సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా కార్యదర్శి లింగమయ్యలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ను మార్చరాదు



డి.ఇ.ఓ కార్యాలయాన్ని మార్చరాదని ఫ్యాప్టో ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అనంతపూర్ పట్టణం మధ్యలో గల ప్రాంతం నుండి జిల్లా కేంద్రమునకు దాదాపు 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతానికి మార్చరాదని ఫ్యాప్టో ఆధ్వర్యంలో డి.ఈ.ఓ. గారికి వినతి పత్రం ఇవ్వడమైనది. కార్యాలయ మార్పు జరిగితే ఫ్యాప్టో ఆధ్వర్యంలో అడ్డుకుంటామని తెలపడమైనది. డి.ఇ.ఓ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నే ఆఫీసు ఉండేటట్లు చూస్తానని, కమిషనర్ గారు ఆఫీసు ఖచ్చితంగా మార్చాలని ఆదేశించారని, కావున అందరికీ అనుకూలంగా కార్యాలయంలో మార్పు ఉంటుం దని అన్నారు. ఈ ప్రాతినిధ్యానికి యు.టి.ఎఫ్ నుంచి ఫ్యాప్టో చైర్మన్ జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్యలు హాజరు కావడం అయినది. ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్‌ను విలీనం చేయరాదు.




ఆంధ్ర ప్రదేశ్ మోడల్ స్కూల్స్ ను పరిపాలన సౌలభ్యతరం కోసం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్‌ను కే.జీ.బీ.వీలను, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ లను విలీనం చేస్తూ మెమోను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసింది . ఉపాధ్యాయుల జాబ్ సర్వీసు నిబంధనలు ఈ మూడింటికి వేరువేరుగా ఉంటాయి. అడ్మిషన్ల ప్రక్రియ వేరుగా ఉంటుంది. కావున వీటిని దృష్టిలో పెట్టుకొని మోడల్ స్కూల్స్ గతంలో లాగా పాఠశాల విద్యా శాఖ కింద స్వయం ప్రతిపత్తిగల పాఠశాలలు కొనసాగిం చాలని, మెమోను ఉపసంహరించుకోవాలని కోరుతూ అనంతపురం జిల్లాలోని 25 మోడల్ స్కూల్స్‌లో పనిచేసే ప్రిన్సిపాల్, పి.జి.టి., టి.జి.టి ఇతర సిబ్బందితో సంతకాలు సేకరించి జులై 17న జిల్లా డిప్యూటీ డీఈవో దేవరాజ్‌కి, విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌కి ఈ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని పంపమని కోరడమైనది.

ఈ కార్యక్రమంలో ఏపీ యం.యస్.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మురళీమోహన్, అనంతపురం జిల్లా యు.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రమణయ్య, కోశాధికారి కోటీశ్వరప్ప, కార్యదర్శి లింగమయ్యలు పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# పోరాటాలు - నిరసనలు

విశాఖపట్నం

## జి.ఓ. 3, 342 అమలుకు ఉపాధ్యాయుల ధర్నా



**సీతంపేట :** గిరిజనులకు తీవ్ర నష్టం కలిగించే జిఒ నంబరు 3 రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయాలని, ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతికి అర్హతలు పొందేందుకు నిర్దేశించిన జిఒ 342ను కొనసాగించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు సీతంపేట డీడీ కార్యాలయం వద్ద జులై 13న ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను గిరిజనులతో మాత్రమే భర్తీ చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం జిఒను తెచ్చిందని గుర్తు చేశారు. ఈ ఉత్తర్వుల వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో కొంతమేరకు విద్యాభివద్ధి జరగడమే కాక ఉపాధి అవకాశాలూ కొంత మెరుగుపడ్డాయని తెలిపారు. ఇటీవల జిఒ నంబరు 3 చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో గిరిజనుల విద్యకు, ఉపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల ఉద్యోగ ఉపాధికి రక్షణగా ఉన్న జిఒ 3ను యథాతథంగా కొనసాగించాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు.

అనంతరం ఐటిడిఎ పిఒ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కుండంగి కృష్ణారావు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సింహాచలం, పాలక కష్ణారావు, కోశాధికారి బిడ్డిక జయప్రకాష్, కార్యవర్గ సభ్యులు హెచ్.సింహాద్రి, ఎ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం

## జి.ఓ.లు 342, 3లను పునరుద్ధరించాలి



**పాడేరు :** జిఓలు 342, 3లను పునరుద్ధరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేశ్, జిల్లా నాయకులు ఎస్.రాంబాబు, కె.రఘునాథ్ కోరారు. జులై 13న పాడేరు ఐటిడిఏ కార్యాలయం గేటు ఎదుట జిఓలు 342, 3లను పునరుద్ధరించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఎస్సి, ఎస్టి ఉపాధ్యాయులకు పూర్తి జీతభత్యాలతో ఉన్నత చదువులకు అవకాశం వున్న జిఓ 342ను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వం రద్దు చేసిన ఆ జిఓను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

తూర్పుగోదావరి

## నాడు-నేడు పనుల అమలులో ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ఫ్యాప్టో నిరసనలు



నాడు-నేడు పనుల అమలులో అధికారుల ఒత్తిడి తగ్గించాలని జూన్ 9వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించడమైనది. ఒత్తిడి తట్టుకోలేక రాజవొమ్మంగిలో ప్రధానోపాధ్యాయుడు కె.నాగేశ్వరరావు మృతి చెందారు. ప్రధానోపాధ్యాయులను కేవలం పర్యవేక్షణకు మాత్రమే వినియోగించాలని, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి అని ఇచ్చిన ఆదేశాలను ఉపసంహరించాలని, క్షేత్ర సమస్యలను పరిగణనలోనికి తీసుకుని పరిష్కరించడానికి విద్యాశాఖాధికారులు కృషి చేయాలని తదితర డిమాండ్లతో నిరసన ప్రదర్శన జరిగింది.

రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డివిరాఘవులు, జిల్లా బాధ్యులు యస్.జ్యోతిబసు, టి.కామేశ్వరరావు, టివిజిజిఆర్.ఆర్.చక్రవర్తి, పి.సురేంద్రకుమార్, కెవివినాగేశ్వరరావు, యస్.వీరబాబు, పివిఎన్.గణేశ్వరరావు, సిహెచ్.సూరిబాబు, బి.ధర్మరాజు, రాష్ట్ర కౌన్సిలర్ జోగా అప్పారావు, ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల అమలులో ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జూన్ 08వ తేదిన యం.ఆర్.సి.ల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించి మండల విద్యాశాఖాధికారులకు వినతిపత్రాలు సమర్పించడమైనది.

## జిఓ 3పై రివ్యూ పిటిషన్ వేయాలి




గిరిజనులకు తీవ్ర నష్టం కలిగిస్తున్న జిఓ 3 రద్దుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యాన గిరిజన ఉపాధ్యాయులు ఆందోళనలు చేపట్టారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జులై 13న తూర్పుగోదావరి జిల్లా చింతూరులో ఐటిడిఏ కార్యాలయాన్ని ముట్టడించారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిఓ 3ని రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ తీర్పుపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్‌సిని నిర్వహించాలన్నారు. జిఓ 342ను యధాతథంగా అమలుచేసి ఎస్‌సి, ఎస్‌టిలకు ఆన్ డ్యూటీ సదుపాయాన్ని కల్పించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాట్లాడుతూ గిరిజనుల రక్షణ, అభివృద్ధి కోసం చేసిన చట్టాలు, జిఓలను తీసేయడం అంటే గిరిజనులు మళ్లీ అడవులకు పంపడమేనని విమర్శించారు. అనంతరం ఐటిడిఏ పిఓ ఆకుల వెంకటరమణకు వినతిపత్రం అందించారు. యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలోని ఉద్యోగాలను ఆ ప్రాంతంలోని గిరిజనులకే ఇవ్వాలనే జిఓ 3, వాటి ప్రయోజనాలను చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు బకాయిబడ్డ డిఏలు తక్షణమే విడుదల చేయాలని, పి.ఆర్.సి.ని వెంటనే అమలు చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సౌకర్యాలను దెబ్బతీసే చర్యలను వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమించక తప్పదని స్పష్టం చేశారు.

అనంతరం ఐటిడిఏ అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ సీనియర్ నాయకులు కె.వెంకట రమణ, జె.దేముడు, పి.నీలకంఠం, టి.చిట్టిబాబు, సిహెచ్.నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ, అధ్యాపకులకు జీతాలు చెల్లించాలి




**భీమవరం :** కరోన వైరస్ వలన ప్రభుత్వాలు అమలు జరిపిన లాక్‌డౌన్ వలన దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు మూతవేయడం వలన మార్చి నుండి మే వరకు మూడు నెలలు జీతాలు లేక వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో వున్న జీతాలు చెల్లించాలని, ప్రభుత్వం ఆర్థికంగా వారిని ఆదుకోవాలని యుటియఫ్ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా జూన్ 9న భీమవరం ఉప విద్యా శాఖాధికారి కార్యాలయం వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపవిద్యాశాఖాధికారికి మెమోరాండం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభి రామయ్య, పి.ఎస్.విజయరామరాజు, రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. కుమార్‌బాబ్జీ, భీమవరం, పాలకోడేరు, ఉండి ప్రధానకార్యదర్శులు కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, కె.త్రిమూర్తులు, కె.వామనమూర్తి, భీమవరం అధ్యక్షులు జి.అబ్రహం, రామమూర్తి, జి.వి.మురళీధర్, జి.సుకుమార్, ఆర్.ఆర్. శర్మ, ఎం.ఎస్.శ్రీనివాస్, బోగేశ్వరరావు, బి.వి.కృష్ణ, ఏసేబు మరియు ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

### జీతాలు చెల్లించాలి

ప్రయివేట్, కార్పొరేట్, పాఠశాలలు, కాలేజీలలో పని చేసే టీచర్స్, లెక్చరర్లకు మార్చి, ఏప్రిల్, మే నెల జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ పిలుపు మేరకు ఏలూరు, భీమవరం, పాలకొల్లు, నరసాపురం, నిడదవోలు, కొవ్వూరు, తణుకు, తాడేపల్లి గూడెం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం పట్టణాలలో జూన్ 6వ తేదీన ధర్నా చేయడం జరిగింది. ఏలూరులో టీచర్ ఎం.ఎల్.సి. రాము సూర్యారావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, పాలకొల్లులో పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఇళ్ల వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

కృష్ణా

## అక్రమబదిలీలు చేపట్టొద్దు




అక్రమ బదిలీలు రద్దు చేయాలని, జిఓ 342ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయులు జులై 15న రాష్ట్రంలోని యుటియఫ్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకునా్రు. అనుమతి లేదనే కారణంతో కార్యాలయం నుంచి నాయకులను పోలీసులు బయటకు రానివ్వ లేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్యాలయం వద్దే నాయకులు నిరసన చేపట్టారు. యుటియఫ్ కృష్ణా జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టి కార్యక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడారు. అక్రమ బదిలీలు రద్దు చేసి ముఖ్యమంత్రి హామీ మేరకు షెడ్యూల్ విడుదల చేయాలని, ఎస్.సి, ఎస్.టి. ఉపాధ్యాయుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.

గుంటూరు

## అక్రమ సెస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేసి, ఎంఇఓ మీద చర్యలు తీసుకోవాలి

మనబడి నాడు-నేడు అమలులో ఎఫ్ఏసి హెచ్ఎంగా బాధ్యతలు తీసుకోలేదనే పేరుతో అచ్చంపేట మండలం, ఎంపియుపి స్కూల్, తాడ్వాయి ఉపాధ్యాయురాలు పి.జీవనజ్యోతిపై విధించిన సస్పెన్షన్ ఉత్తర్వులను తక్షణం రద్దు చేసి, ఆమెను తక్షణం విధుల్లోకి తీసుకో వాలని, తప్పుడు సమాచారం ఇచ్చిన ఎంఇఓపై చర్యలు తీసుకోవా లని జిల్లా విద్యాశాఖాధికారికి యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు ప్రాతినిధ్యం చేశారు.

## ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టర్లను అప్‌డేట్ చేయాలి

అనేక మండలాల్లో ఉపాధ్యాయుల సర్వీస్ రిజిష్టర్లు అప్‌డేట్ చేయబడలేదు. వారి సర్వీస్‌కు సంబంధించిన అనేక అంశాలు ఇప్పటికీ నమోదు చేయలేదు. ఇ-ఎస్ఆర్‌లో ఇప్పటివరకూ ఉన్న విషయాలన్నిటినీ నమోదు చేయవలసి ఉంది. అందువల్ల తక్షణం మండల విద్యాశాఖాధికారులందరూ సర్వీస్ రిజిష్టర్‌లు అప్‌డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి మెయిల్ ద్వారా యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.

## డిఇఓ కార్యాలయం వద్ద ఫ్యాప్టో నిరసన

మన బడి నాడు-నేడు పనులకు సంబంధించి ప్రధానోపాధ్యా యులపై ఒత్తిళ్లు ఆపి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ఫ్యాప్టో నాయకులు కోరారు. ఫ్యాప్టో డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపింది. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.బసవ లింగారావు, జిల్లా జనరల్ సెక్రటరీ, కోశాధికారులు నరసింహారావు, శౌరిరాయుడు, రాష్ట్ర నాయకులు ఎన్.వెంకటేశ్వర్లు, బెనహర్, జిల్లా ఫ్యాప్టో కో-చైర్మన్‌లు ప్రేమ్‌కుమార్, ఎస్.రామచంద్రయ్య, కోశాధికారి వీరాంజనేయులు తదితరులు వున్నారు.

## మద్యం షాపులను తెరిచి కరోనాను వ్యాప్తి చేయవద్దు



మద్యంషాపుల ద్వారా కరోనాను వ్యాప్తి చేయవద్దంటూ "ప్రజా సంఘాల ఐక్యవేదిక" ఆధ్వర్యంలో బ్రాడీపేటలో ఉన్న ప్రజాసంఘాల కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా మద్యం షాపులను వెంటనే మూసివేయాలంటూ యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్ కుమార్, కె.నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, కోశాధికారి ఎం.కళాధర్ పాల్గొన్నారు.

ప్రకాశం

## ఉపాధ్యాయులపై కక్షసాధింపులా...?

**చీరాల :** విద్యార్థులు లేకపోయినా ఉపాధ్యాయులను బడికి హాజరుకావాలని ఉత్తర్వులు ఇవ్వడం కేవలం అధికారుల కక్షసాధింపు చర్యలకు నిదర్శమని చీరాల యుటియఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీభాషా, జి.సూరిబాబు, ఎయిడెడ్ కన్వీనర్ కె.వీరంజనేయులు, మహ్మద్ ఖాసి, హైమారావులు తెలిపారు. విద్యార్థులు లేకుండానే పాఠశాలలకు ఉపాధ్యాయుల వెళ్ళాలనే సర్క్యులర్ 145ను కేవలం కక్షసాధించడానికి ఇచ్చినట్లు ఉందన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహించి ప్రభుత్వానికి, అధికారులకి సహకరించినప్పటికి చెప్పిన అన్ని పనులు సకాలంలో చేస్తు న్నప్పటికి కరోనా తీవ్ర రూపం దాల్చే సమయంలో ఉపాధ్యాయులను విద్యార్థులు లేకుండానే పాఠశాలలకు వెళ్ళమనడం సరైనది కాదని వారు డిమాండ్ చేశారు.

కర్నూలు

## పోస్టుకార్డు ఉద్యమం



**ఎమ్మిగనూర్ :** బదిలీ షెడ్యూల్‌ను విడుదల చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని జూన్ 10 వరకూ ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు పంపాలని నిర్ణయించినట్లు తెలిపారు. యుటియఫ్ కార్యాలయంలో పోస్టుకార్డులు రాసి ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు పంపారు. ఈ సందర్భంగా జె.యల్లప్ప మాట్లాడుతూ మూడేళ్లుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో పదేళ్లుగా ఒకే పాఠశాలలో పనిచేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని చెప్పారు. వీరంతా బదిలీల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగరాజు, డివిజన్ నాయకులు పెద్దారెడ్డి, రామాంజనేయులు, కౌలన్న, పాల్, మల్లికార్జున, యు.రాజు, వెంకటేష్, గురుస్వామి, రామదాస్, నాగరాజు, వీరేష్, బసవరాజులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన




**నంద్యాల :** ఫ్యాప్టో ఆధ్వర్యంలో నంద్యాల ఉపవిద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట ఫ్యాప్టో నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా ఉధృతి సందర్భంలోనూ పాఠశాలకు ఉపాధ్యాయులను రమ్మనడం, విద్యార్థుల సందేహాలు తీర్చడానికి, ఇది సరైన సమయం కాదన్నారు. వారంలో మూడు రోజులు పాఠశాలలు తెరవమనడం సమంజసం కాదన్నారు. ఈకార్యక్రమాన్ని ఉపాధ్యాయులు బహిష్కరించమని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ ఈ నెల 22 వ తేదీలోగా ప్రకటించాలన్నారు. ఈకార్యక్రమంలో యుటియఫ్ తో పాటు ఫ్యాప్టో నాయకులు పాల్గొన్నారు.

అనంతపురం

## ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్, ప్రొఫెసర్, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన



పి.టి.యల్.పి.డబ్ల్యు. అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం బస్టాండ్ ఎదురుగా వున్న నారాయణ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఎదుట ప్రైవేట్ టీచర్ల మార్చి, ఏప్రిల్, మే మూడు నెలల జీతాలు ఇవ్వాలని, కరోనా భృతి కింద పది వేలు ఇవ్వాలని, ఉద్యోగాల నుంచి తొలగించరాదని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్ హాజరు కావడమైనది.

## జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నిరసన



జూన్ 8న డి.ఇ.ఓ.కార్యాలయం ఎదుట పి.టి.యల్.పి.డబ్ల్యు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో యు.టి.ఎఫ్, డి.వై.ఎఫ్.ఐ, యస్.యస్.ఐ నాయకులు పాల్గొన్నారు. 3నెలల జీతాలు, కరోనా భృతి పదివేలు ఇవ్వాలని, ఉద్యోగాల నుంచి తొలగించరాదని, నినాదాలు చేస్తూ నిరసన తెలపడమైనది. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి శ్యామూల్‌కి వినతిపత్రం ఇవ్వడమైనది. పి.సి.ఎల్.పి. నాయకులు, యు.టి.ఎఫ్. నుంచి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి. రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, కోశాధికారి కోటీశ్వరప్ప, జిల్లా కార్యదర్శి లింగమయ్య,ఆడిట్ కన్వీనర్ అనిల్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# సదస్సులు - సమావేశాలు

తూర్పుగోదావరి

## విజయవంతమైన ఇ-యస్.ఆర్. అవగాహనా తరగతులు



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రవేశపెడుతున్న ఇ-సర్వీస్ రిజిస్టర్ ఆన్ లైన్‌లో చేసే విధానాన్ని అవగాహన పరచడానికి యుటిఎఫ్ తూగోజిల్లా శాఖ రాజమండ్రి, అమలాపురం, కాకినాడ కేంద్రాలలో క్లాసులను కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా భౌతిక దూరాన్ని పాటిస్తూ నిర్వహించింది. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్ ఇ-యస్.ఆర్. ఆన్‌లైన్ చేసే విధానాన్ని అవగాహన పరిచారు. ప్రతి కేంద్రంలోను సుమారు ఐదు గంటల పాటు ఫండమెంటల్ రూల్స్, సర్వీస్ రూల్స్, సిసిఏ రూల్స్ మొదలైనవి పూర్తిగా తెలియజేసి క్లాస్ నిర్వహించడంతో విజయవంతమైనాయి.

రాజమండ్రి కేంద్రంలో ఎస్.టి.ఎఫ్.ఐ. జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా బాధ్యులు యం.విజయగౌరి, జె.రూపస్ రావు, అమలాపురం కేంద్రంలో జిల్లా బాధ్యులు టి.కామేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, కాకినాడ కేంద్రంలో జిల్లా బాధ్యులు టి.వి.జి.జి.ఆర్.ఆర్. చక్రవర్తి, కె.వి.వి.నగేష్, పి.వి.ఎన్. గణేశ్వర రావు, సిహెచ్.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇ-యస్.ఆర్. అవగాహనా తరగతులను ఆత్రేయపురం, అయినవిల్లి, కాజులూరు మండల శాఖలు నిర్వహించారు.

## జిల్లా వెబ్ సైట్ / యాప్ లపై వర్క్ షాప్




యుటిఎఫ్ తూగోజిల్లా శాఖ అధికారిక వెబ్‌సైట్ మరియు ఆండ్రాయిడ్ యాప్‌ల తయారీ నిమిత్తం సూచనలు, సలహాలకై జూన్ 28వ తేదీన అమలాపురం ఎంప్లాయీస్ హెూం నందు వర్క్ షాప్ నిర్వహించడమైనది. రాష్ట్ర బాధ్యులు కె.యస్.యస్.ప్రసాద్, జి.ప్రభాకరవర్మ, డివిరాఘవులు, జిల్లా బాధ్యులు యస్.జ్యోతిబసు, టి.కామేశ్వరరావు, పెంకే వెంకటేశ్వరరావు, యస్.వీరబాబు, పివిఎన్.గణేశ్వరరావు, సిహెచ్.సూరిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివినరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి

## ఇ-ఎస్ఆర్ పై శిక్షణా తరగతి

జూన్ 10న జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది. ముఖ్య అతిథిగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరైనారు. ఈ శిక్షణలో 176మంది హాజరైనారు.

గుంటూరు

## జిల్లా కార్యాలయంలో బయోమెట్రిక్ డివైస్ ప్రారంభం



యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యాలయంలో బయోమెట్రిక్ డివైస్‌ను ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సంబంధించిన అన్ని బిల్లులు చేసుకోవడానికి ఈ డివైస్ ఉపయోగపడుతుంది. ఈ బయోమెట్రిక్ డివైస్‌ను SPVZPHS నంబూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.జయరామిరెడ్డి బహూకరించి, ఆయనే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎం.కళాధర్, యుటియఫ్ సీనియర్ నాయకులు, ప్రధానోపాధ్యాయులు కె.విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యాలయంలో గ్రంథాలయం ప్రారంభం



బ్రాడీపేటలో ఉన్న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో గ్రంథాలయం ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, కె.నాగమల్లేశ్వరరావు తెలిపారు.

యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు కె.జోజయ్య ఈ గ్రంథాలయం ప్రారంభించారు. జోజయ్య తన దగ్గర ఉన్న ఎంతో విలువైన పుస్తకాలను జిల్లా కార్యాలయానికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక కాలంలో సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా, డిజిటల్ పుస్తకాలు, మెయిల్స్ లాంటివి వచ్చినా పుస్తకాలకున్న విలువ ఏ మాత్రం తగ్గలేదని, యుటియఫ్ కార్యాలయం కేవలం ఉపాధ్యాయులకే కాకుండా, అన్ని రకాల ఉద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుందని, అందువలన తన దగ్గర ఉన్న పుస్తకాలన్నీ కార్యాలయానికి ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో జిల్లా సీనియర్ నాయకులైన ఎం.రాయన్న, వి.విశ్వనాథం బహూకరించిన పుస్తకాలు, తానిచ్చిన పుస్తకాలన్నింటితో నాయకులు గ్రంథాలయం ప్రారంభించడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా పూర్వ అధ్యక్షులు ఎం.డి.గౌస్, జె.వి.వి.నాయకులు, ఎల్.వేణు, గోపాల్, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

## పొదిలి ప్రాంతీయ మండలాలు ఆధ్వర్యంలో ఇ.యస్.ఆర్ పై అవగాహన



జూన్ 24న యు.టి.యఫ్ పొదిలి ప్రాంతీయ మండలాల ఆధ్వర్యంలో ఇ.యస్.ఆర్ మీద అవగాహన సదస్సులో యు.టి.యఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి పాల్గొని మూడు మండలాల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. పై కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వి.యస్.కె. రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్.అబ్దుల్‌హై, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బుజ్జిబాబు, పొదిలి మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.బాలకాశిరెడ్డి, సిహెచ్. వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల అధ్యక్షులు చంద్రమౌళి, పి.వెంకటేశ్వర్లు మర్రిపూడి మండల కోశాధికారి కోటేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, శివారెడ్డి, శేషారావు, శ్రీనివాసులు మొదలగు వారు పాల్గొన్నారు.

**గుడ్లూరు :**

యు.టి.యఫ్ గుడ్లూరు మండల శాఖ జెడ్పీహెచ్‌యస్ గుడ్లూరులో నిర్వహించిన ఇ.యస్.ఆర్ మీద ఒక్కరోజు అవగాహన సమావేశానికి ఎ.చంద్రమౌళిశ్వరరావు, కిలారి.వెంకటేశ్వర్లు, పి.భాస్కర్ గార్లు రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు.



ఈ సమావేశా నికి విచ్చేసిన ప్రాంతీయ మండలాల భాద్యులు, గుడ్లూరు మండల యు.టి.యఫ్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

**కనిగిరి :**




కనిగిరి యు.టి.యఫ్ కార్యాలయం నందు ఇ.యస్.ఆర్ పై అవగాన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్.ఖజారహంతుల్లా, జిల్లా ఆడిట్ కన్వీనర్ యం.రాము, యన్.రామచంద్రారెడ్డి, ప్రాంతీయ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.వి.రమణారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, డి.రవీంద్ర ప్రసాద్ రెడ్డి మరియు 40మంది సభ్యులు పాల్గొన్నారు.

**వేటపాలెం :**



వేటపాలెం యు.టి.యఫ్ కార్యాలయం నందు ఇ.యస్.ఆర్ పై అవగాన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి.సూరిబాబు మరియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాంబశివరావు, వెంకటేశ్వర్లు మరియు 60మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఇంకొల్లు :**

యు.టి.యఫ్ ఇంకొల్లు మండల శాఖ ఆధ్వర్యంలో ఇ.యస్.ఆర్ పై అవగాహన సదస్సు జూన్ 10న నిర్వహించబడింది. ఈ

కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా యు.టి.యఫ్ జిల్లా అకడమిక్ కన్వీనర్ సిహెచ్.హనుమంతరావు మరియు కె.రమేష్‌రెడ్డి వ్యవహరించి ఆన్‌లైన్‌లో వివరణలతో అందించబడింది. ఈ సదస్సులో యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యు.చెంచయ్య, ఇంకొల్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.యస్.అజయ్‌బాబు, టి.శ్రీనివాస రావు మరియు 32మంది ఉపాధ్యాయులు పాల్గొని ఇ.యస్.ఆర్ పై పూర్తి అనగాహన పొందారు.

కర్నూలు

### నాడు-నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తగదు



నాడు-నేడు కింద ఎంపికైన జిల్లాలోని 1101 పాఠశాల ప్రధానోపాధ్యాయులపై రాజకీయనాయకుల ఒత్తిడి తగదని యుటియఫ్ రాష్ట్రకార్యదర్శి కె.సురేష్ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, జె.సుధాకర్ పేర్కొన్నారు. ఎమ్మిగనూర్ ప్రాంతీయకార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోమౌలికవసతుల కల్పనకు జిల్లాలో మొదటి విడతలో 1101పాఠశాలలో ఎలక్ట్రికల్ వస్తువులు,స్టీలు,సిమెంట్ వంటివాటిని ఫలాన షాపులోనే కొనాలని రాజకీయనాయకులు, ఏఇ లు ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి తెస్తున్నారని మరికొన్ని చోట్ల కొన్న వస్తువులను వెనక్కి ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో జయరాజు, రవికుమార్, హేమంత్, వేణుగోపాల్, నారాయణ, రాజు, దేవపాల్, రామాంజినేయులు, రాజశేఖర్, లక్ష్మన్న వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

### ఇ-ఎస్ఆర్‌పై అవగాహన



జూన్ 6న ఎమ్మిగనూర్ ప్రాంతీయ కార్యాలయంలో మండల నాయకులకు ఇ-ఎస్ఆర్‌పై జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యం.నాగ రాజు, ఎమ్మిగనూర్, నందవరం, గోనెగండ్ల, పెద్దకడబూర్, మంత్రాలయం మండలాల నాయకులు పెద్దారెడ్డి, రమాంజనేయులు, సుధాకర్, రామదాసు, పాల్, కౌలన్న, యు.రాజు, గురుస్వామి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పౌల్‌రాజ్ హఠాన్మరణం



యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూదోట ఇగ్నీషియస్ పౌల్‌రాజ్ జులై 17న గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన గుంటూరు జిల్లా చేబ్రోలు మండలంలో ఆర్.సి.ఎం. ఎయిడెడ్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. యుటియఫ్‌లో క్రియాశీల సభ్యుడుగా సేవలందించారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిరంతరం కృషి చేసేవారు. వారి మృతి పట్ల యుటియఫ్ రాష్ట్ర కమిటీ, గుంటూరు జిల్లా కమిటీ, చేబ్రోలు మండలశాఖ తీవ్ర సంతాపాన్ని తెలియజేసాయి.

## ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్థ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్య ఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.యల్లప్ప, యం.సుధాకర్‌లు డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ ద్వారా జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి జె.యల్లప్ప అధ్యక్షతన వహించారు. సిపిఎస్ రద్దు చేయాలని ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, మంత్రులకు వినతిపత్రాలు అందజేయాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు రవికుమార్, హేమంత్ కుమార్, మద్దిలేటి, జయరాజు, తిమ్మన్న, యెహోషువ, రఫిక్, వీరా రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# కుటుంబ సంక్షేమ పథకం

తూర్పుగోదావరి

## కుటుంబ సంక్షేమ పథకం చెక్ పంపిణీ



దివంగత తుర్రం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు జూన్ 17న రూ. 2,50,000/-లు కుటుంబ సంక్షేమ పథకం సంఘీభావ విరాళం చెక్ పంపిణీ జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పథకం జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు టిజివాషింగ్టన్, జిల్లా కార్యదర్శులు ఇ.శ్రీమణి, కె.కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.విల్సన్ బాబు, కుసంప జిల్లా కార్యదర్శి ఎన్.గోవిందరాజులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విశ్వరాజ్, రంపచోడ వరం మండల శాఖ బాధ్యులు వెంగళరావు, టాల్ స్టాయ్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

## కుటుంబ సంక్షేమ పథకం విరాళం అందజేత



యు.టి.యఫ్ జిల్లా కార్యదర్శి భీమిశెట్టి హనుమంతరావు, యస్.ఎ.గణితం, (ఎ.ఆర్ జెడ్పీహెచ్‌యస్, దద్దుకూరు) గారు, గుండె పోటుతో స్వర్గస్తులైనారు. వారి మరణానికి జిల్లా శాఖ సంతాపం తెలియజేసింది. వీరి కుటుంబ సభ్యులకు కుటుంబ సంక్షేమపథకం చెక్కును రూ.1,50,000లును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు యస్.రవి, ఆడిట్‌కమిటీ మెంబర్ యు.చెంచయ్య అకడమిక్ కన్వీనర్ సిహెచ్.హనుమంతరావు, మండల అధ్యక్షులు కె.యస్.అజయ్‌బాబు గార్లు మండల బాధ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ పథక సంఘీభావ నిధి పంపిణీ



యు.టి.యఫ్ పొదిలి కార్యాలయంలో మర్రిపూడి మండలం గుండ్లసముద్రం యూపీ నందు పనిచేస్తూ చనిపోయిన శ్రీమతి వెన్నెల సుబ్బమ్మగారి కుమారులకు (తోట శివ రాజేష్ మరియు ప్రవీణ్) యు.టి.యఫ్ కుటుంబ సంక్షేమపథకం రూ.1,50,000/-లకు చెక్కును మర్రిపూడి మండల విద్యాశాఖాధికారి ఎస్.కె.డాంగే షరీఫ్ మరియు యు.టి.యఫ్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి గారి చేతులమీదుగా అందజేసినారు.

ఈ కార్యక్రమంలో యు.టి.యఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వి.యస్.కె రాజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి షేక్.అబ్దుల్ హై, జిల్లా ఆడిట్‌కమిటీమెంబర్ బుజ్జిబాబు, మర్రిపూడి మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగయ్య, పొదిలి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.బాలకాశిరెడ్డి, సిహెచ్. వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ప్రధానకార్యదర్శి జి.శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చిట్టంశెట్టి సుబ్బారావు, పి.వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాసరావు, సిహెచ్.కోటేశ్వర రావు, యస్.కె.జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

**కుటుంబ సంక్షేమ నిధి విరాళం :-**



స్వర్గీయ యస్.శంకరబాబు కుటుంబ సభ్యులకు యు.టి.యఫ్ కుటుంబ సంక్షేమ సంఘీభావ విరాళ చెక్కును రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు వారి కుటుంబానికి రూ.1,50,000/-ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు జి.సూరి బాబు, షేక్.జానీభాష ప్రాంతీయ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమవార్తలు

# కోవిడ్-19 - సామాజిక కార్యక్రమాలు

శ్రీకాకుళం

## వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**నరసన్నపేట:** జాతీయ రహదారిపై 200 మందికి ఆహార పోట్లాలు, మంచినీరు, అరటిపల్లు పంపిణీ కార్యక్రమం మండల శాఖ అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తి పాటు జిల్లా కార్యదర్శి కె.వైకుంఠరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.అప్పలనాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.ధమయంతి, మండలశాఖ గౌరవాధ్యక్షులు జామి రామచంద్రరావు, కోశాధికారి ఎల్.శ్రీనివాస రావు, ఆర్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**లావేరు :**



కోవిడ్-19 వ్యాధి కారణంగా మార్చి 24 నుండి లాక్‌డౌన్ విధించడం వలన నిరాశ్రయులైన పేద కుటుంబాలను ఆదు కోవాలనే ఉద్దేశ్యంతో ఏపియుటియఫ్ లావేరు మండలశాఖ శ్రీకాకుళం జిల్లా మూడు విడతలుగా సహాయ కార్యక్రమాలు చేపట్టింది. దీనికిగాను 30మంది దాతలు వస్తు రూపంగానూ, 102మంది ధన రూపంతో సహాయం చేశారు. వీరిలో ఉపాధ్యాయు లు, దాతలు కూడా ఉన్నారు. తాండ్ర కృష్ణారావు అనే ఉపాధ్యాయుడు 6 క్వింటాళ్ళు రైస్, 2 క్వింటాళ్ళ కందిపప్పును భూరి విరాళంగా సుమారు రూ.35,000/-లు విలువ చేసేవి అందించి ముఖ్య భూమిక పోషించారు.

మొదటి విడతగా శ్రీకాకుళం పట్టణంలో సంచార కుటుంబాలు, ఇళ్ళలో పనిచేసేవారు, రిక్షా కార్మికులను గుర్తించి వారికి కూపన్లు ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 10న 110 రేషన్ కిట్లు యుటియఫ్ ఆఫీస్ వద్ద, ఏప్రిల్ 11న ఎన్‌జిఓ హోం శ్రీకాకుళం వద్ద 100 రేషన్ కిట్లు, ఏప్రిల్ 12న 100 రేషన్ కిట్లు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంను గౌరవ డిఇఓ కె.చంద్రకళ ప్రారంభించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.గిరిధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామ మూర్తి, హెచ్.అన్నాజీరావు, జి.శ్రీరంగనాయకులు, జి.సురేష్, బి. రవికుమార్, వై. ఉమాశంకర్, లావేరు మండల శాఖ అధ్యక్షులు పి.శ్యామలరావు, ప్రధానకార్యదర్శి రెడ్డిత్రినాథరావు, కోశాధికారి పి. పోలినాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



రెండవ విడతగా లావేరు మండలంలో సుమారు 50 గ్రామాలలో నిరుపేదలకు 300 రేషన్ కిట్లు ఊరూరా తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఇతర జిల్లాల నుండి పని నిమిత్తం వచ్చి లాక్‌డౌన్ వలన ఇక్కడ చిక్కుకున్న వారికే సహాయం చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా కార్యదర్శి వై.ఉమాశంకర్, లావేరు మండల శాఖ ప్రధానకార్యదర్శి ఆర్.త్రినాథరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మూడవ విడతగా పేదల నాయకుడు ప్రజల మనిషి అయిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి సందర్భంగా మే 19వ తేదీ మొదలుకొని దపదఫాలుగా 11 పూటలు జాతీయ రహదారి గుండా వెళ్ళే వలస కూలీలకు ఆహార పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మొత్తంగా 3,600 ఆహార పొట్లాలు, 600 వాటర్ బాటిల్స్, 3000 వాటర్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. అతి ముఖ్యమైన ఆహార ప్యాకెట్లు పంపిణీలో జిల్లా కార్యదర్శి వై.ఉమా శంకర్ ఇంటివద్ద తయారు చేయడం జరిగింది. వంట, ప్యాకింగ్ లోను, రవాణాలోనూ ఉషోదయ కాలనీకి చెందిన యువకులు, మహిళలు మొత్తంగా సుమారు 40మంది పాల్గొన్నారు. ఒక రోజున మహిళలు 660 చపాతీలను చేసి, 220 ప్యాకెట్లు అందించారు. ఈ పంపిణీని సోషల్ మీడియా ద్వారా చూసిన ఏపిఎస్‌డబ్ల్యుఆర్

స్కూల్స్ దుప్పలవలస, కొల్లివలస వారు రూ.12,000/-లు విరాళంగా ఇచ్చారు.

ఆహార పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామ మూర్తి, జి.శ్రీరంగనాయుడు, వై.ఉమాశంకర్, మండలశాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.త్రినాథరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.బాలభాస్కర్, ఎం.వి.ఎస్.ఎన్. భట్లు, జి.వి.రమణ, పి.లక్ష్మణరావు, కె.రామరావు, టి.శ్యామలరావు, బి.శ్రీనివాసరావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**కంచిలి :**



కోవిడ్ 19 లాక్‌డౌన్ కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతూ, తమ గమ్యానికి బయలుదేరి వెలుతున్న నిరుపేద వలస కూలీలకు ఏపియుటియఫ్ కంచిలి మండల శాఖ మే 23న ఆధ్వర్యం కంచిలి కేశవయ్య డాబా దగ్గర ఉన్న హైవే వద్ద ఉదయం 10 గంటలకు ఒక్కొక్కరికి ఫుడ్ ప్యాకెట్లు మరియు ఒక లీటర్ మినరల్ వాటర్ బాటిల్ చొప్పున 250 ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, అధ్యక్షులు సుదర్శన్ బెహర, సహాధ్యక్షులు పైల పురుషుత్తం రెడ్డి, గౌరవాధ్యక్షులు జె.భగవతి రావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్. వెంకటరావు, ముఖ్యంగా యుటియఫ్ ఐకాన్స్ బుళ్లుబెహర, మురళి నాయికొ, ప్రసన్నప్రధాన్, అమితగౌడలు దగ్గరుండి తమ సేవల్ని అందించి కార్యక్రమం విజయవంతం చేశారు. వీరితో బాటు సీనియర్ కార్యకర్తలు దండసి సాహు, త్రినాద్ సాహు, రంజిత్ గౌడ, జోగేందర్ మహాపాత్రో, పురందర బిసాయి, త్రిలోచన్ ప్రధాన్ లు పాల్గొన్నారు.

### వలస కార్మికులకు భోజనం పంపిణీ



కరోనా కారణంగా ఉపాధి కోల్పోయి తమ స్వస్థలాల బాట పట్టిన వలస కార్మికులకు మే 18 నుండి మే 21 వరకు ఉదయం, సాయంత్రం భోజనం, నీరును 1600మంది వలస కార్మికులకు యుటియఫ్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ అనంతరం జరిగిన కార్యక్రమంనకు యుటియఫ్ జిల్లా కార్యదర్శి గురుగుబెల్లి రంగ నాయకులు అధ్యక్షత వహించగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘం యుటియఫ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్ల రూపాయలతో జిల్లాలో 26 లక్షల రూపాయలతో వలస కార్మికులకు, ఉపాధి కోల్పోయిన వారికి నిత్యావసరాలు, ఆహారం అందజేసినట్లు తెలిపారు.

యుటియఫ్ జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్ మాట్లాడుతూ వలస కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు కె.రామారావు, పి.లక్ష్మణరావు, ఎస్. నర్సింహామూర్తి, సునీల్, పి.కృష్ణారావు, లావేరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి రెడ్డి త్రినాథరావు, నాయకులు శ్యామలరావు, జి.వి.రమణ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### వలస కార్మికులకు ఆహార పొట్లాల పంపిణీ

కరోనా కారణంగా తమ స్వగ్రామాలకు వెళ్తున్న వలస కార్మికులకు యుటియఫ్ లావేరు మండల శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జాతీయ రహదారిపై 190మందికి ఆహార పొట్లాలను, మంచినీటి బాటిళ్లను మే 23న పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్, లావేరు మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.శ్యామ్, రెడ్డి త్రినాథరావు, నాయకులు బుడుమూరు త్రినాథరావులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి

### చెవిటి, మూగవాళ్లకు రైస్ పంపిణీ



తూర్పుగోదావరి జిల్లా ఆడిట్ మరియు ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ **ఐ.ప్రసాదరావు** జూన్ 15న కాకినాడ ఇంద్రపాలెం గ్రామంలో కరోనా ప్రభావం వల్ల ఇబ్బంది పడుతున్న చెవిటి-మూగ (డెఫ్ & డంబ్) పేద కుటుంబాల వారికి తన సొంత డబ్బుతో సుమారు 3000/- మూడు వేల రూపాయలతో బియ్యం కిట్లు అందజేయుట జరిగింది.

పశ్చిమగోదావరి

### వలస కూలీలకు భోజనం



**పాలకోడేరు:** లాక్ డౌన్ కారణంగా పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో గల డెల్టా పేపర్ మిల్‌లో పని చేయడానికి వచ్చిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన వలస కూలీల వందమందికి యుటిఎఫ్ మండల కమిటీ రెండు పూటలు భోజన ఏర్పాట్లు చేసింది. భోజనంతో పాటు వలస కార్మికుల పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్‌లు మరియు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపి మూర్తి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ఎస్. విజయరామరాజు యు టి ఎఫ్ పాలకోడేరు , భీమవరం మండలాల ప్రధాన కార్యదర్శులు కె. త్రిమూర్తులు, కె ఎస్ కె ప్రసాద్, బి వి కృష్ణ, మల్లుల శ్రీనివాస్, మల్లుల ఫణి శేఖర్, పాల శ్రీ ని వాసరావు సి.ఐ.టి.యు. డెల్టా అధ్యక్షులు జె.ఎన్.వి గోపాలన్, వై నరసింహ మూర్తి, క్రాంతి బాబు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం

## వలస కూలీలకు భోజన సదుపాయం



**ప్రకాశం జిల్లా ఒంగోలు :** యు.టి.యఫ్ ప్రకాశం జిల్లా కుటుంబ సంక్షేమం పథకం తరపున మే 22న ఒంగోలు దక్షిణ బైపాస్ కూడలి వద్ద 200మంది వలస కార్మికులకు భోజన ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేయడమైనది. ఈకార్యక్రమంలో యు.టి.యఫ్ జిల్లా అధ్యక్షులు యస్.రవి, గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శులు యన్.చిన్న స్వామి, జి.ఉమామహేశ్వరి, ఒంగోలు మండలశాఖ అధ్యక్షులు రంగారెడ్డి, కొత్తపట్నం మండలశాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.రాము, కె.హనుమంతరావు, డి.వై.యఫ్.ఐ, ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## శ్రమకి విలువ ఇచ్చిన సోమరాజు



యుటిఎఫ్ పూర్వపు జిల్లా కార్యదర్శి పోడూరు మండలం యూటీఎఫ్ కార్యకర్త ఎం.పి.యు.పి. స్కూల్ జిన్నూరు పాలెంలో సోషల్ ఉపాధ్యాయుడిగా పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ జూన్ 30న పదవీ విరమణ చేసిన పి.సోమ రాజు పదవీ విరమణ కార్యక్రమంలో వాళ్ళింట్లో పని చేసే పని అమ్మాయి దంపతులకు సన్మానం చేసి50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఇచ్చారు. శ్రమకి సోమరాజు ఇచ్చిన విలువకు యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి అభినందనలు తెలిపారు.

## ఘనంగా అల్లూరి జయంతి



**భీమవరం :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని యుటియఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమవరం అడ్డ వంతెన వద్ద గల అల్లూరి విగ్రహానికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.గోపీమూర్తి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా మోగల్లు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన అల్లూరి సీతారామరాజు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించాడని, మన్యంలో జీవిస్తున్న గిరుజనుల హక్కుల కోసం పోరాడాడని, భారత దేశ బానిస సంకెళ్ళు నుండి విముక్తి సాధించడం కొరకు తన ప్రాణాలు తృణప్రాయంతో వదిలి పెట్టాడని, తను బ్రతికింది 26 సంవత్సరాలే అయిన ఆయన జీవితం అందరికీ ఆదర్శం అన్నారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్. పట్టాభిరామయ్య, పి.ఎస్.విజయరామరాజు, పూర్వ జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు, భీమవరం రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.అబ్రహం, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఎం.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద వర్ధంతి



భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా యుటియఫ్ ఆధ్వర్యంలో భీమవరం యుటియఫ్ కార్యాలయంలో నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి యుటియఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి పి.సీతారామరాజు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారత దేశకీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య, పి.ఎస్.విజయరామ రాజు, భీమవరం రూరల్ అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు జి. అబ్రహం, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఎం.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**పదవ తరగతి పరీక్షలు ఆరు పేపర్లకు కుదింపు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education- Comprehensive Evaluation pattern of examination system - Introduction of six paper pattern to reduce the strain caused to the students due to COVID-19 situation and the consequent lockdown- Orders - Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**G.O.Ms.No.30** **Dated:12.06.2020**

**Read the following:-**

1. G.O.Ms.No.82, S.E.(Prog.II) Dept., Dated: 29.10.2015.
2. G.O.Ms.No.41, S.E.(Prog.II) Dept., Dated: 07.06.2016.
3. G.O.Ms.No.80, S.E.(Prog.II) Dept., Dated: 25.10.2017.
4. G.O.Ms.No.62, S.E.(Prog.II) Dept., Dated: 18.09.2018.
5. G.O.Ms.No.41, S.E.(Prog.II) Dept., Dated: 28.06.2019.
6. G.O.Ms.No.69, S.E.(Prog.II) Dept., Dated: 15.10.2019.
7. G.O.Ms.No.3, S.E.(Prog.II) Dept., Dated: 09.01.2020.
8. From the CSE, e-File No.ESE02-35/13/2020-TET-CSE, dt.03.6.2020.

****

**ORDER:**

The Commissioner of School Education, vide reference 8th read above, proposed the Government, for conducting of S.S.C Public Examinations by introduction of Six paper pattern instead of the existing eleven papers by citing the following reasons.

a) Due to the spread of COVID-19 all the schools are closed from 19th March 2020. The Hostelers in the Residential Societies' schools and the hostelers of other BC welfare, SC welfare and Tribal welfare have been asked to vacate as a precautionary measure to stop the spread of COVID-19.
b) The announcement of lock down from 25th March 2020 on wards have brought the normal life to stand still.
c) The students have become inaccessible to studies due to long period of lockdown.
d) The students belong to the poor and vulnerable households having no access or partial access to the technology shall be provided with a level playing field to ensure equity.
e) The six paper pattern will be for this year only to tide over the difficulties involved due to COVID-19 and the consequent lock down.
f) The six paper pattern will reduce the strain on the students as the number of questions are reduced from 360 to 197 (i.e., 163 questions are reduced).
g) Half an hour time is increased from 2 Hr 45 Minutes to 3 Hr 15 minutes.
h) Marks are doubled and this will enable the students to score marks easily.
i) As a part of the six paper pattern General Science paper-I (Physical Science) and General Science paper-II (Biological Science) are to be merged as one paper as General Science. The question paper will be for 100 marks with 33 questions. The 100 marks question paper is divided in to part-A (Physical Science) and Part-B (Biological Science) with four sections in Part- A and Part-B.
j) Answer booklets and OMR will be issued separately for physical science (Part-A) and biological science (Part-B) to facilitate evaluation without any difficulty.

2. After careful consideration of the matter, Government hereby order the following.

a) The G.O.Ms. No.69, School Education (PROG.II) Dept., dated: 15-10-2019 read with the amendments issued there to in G.O.Ms.No.3, School Education (PROG.II) Dept., dated: 09-01-2020 will hold good except the introduction of Six paper pattern duly relaxing the orders issued in the reference 1st read above and other aspects that are introduced to make the exam student friendly due to COVID-19 situation and the consequent lockdown.
b) The six paper pattern will be in force for the SSC Public Examinations 2020 and the advanced supplementary examinations 2020 only.
c) From March, 2021 onwards the eleven paper pattern as envisaged in G.O.Ms.No.69, School Education (PROG.II) Dept., dated: 15-10-2019 read with the amendments issued there to in G.O.Ms.No.3, School Education (PROG.II) Dept., dated: 09-01-2020 will come in to force.
d) The six paper pattern is introduced for the benefit of the students belong to the poor and vulnerable households having no access or partial access to the technology to be provided with a level playing field to ensure equity.
e) The six subjects will have six papers with 100 marks each.
f) As a part of the six paper pattern, General Science paper-I (Physical Science) and General Science paper-II (Biological Science) shall be merged as one paper as General Science.
g) General Science question paper for 100 marks shall be divided into Part- A and Part-B with continuous question

numbers up to 33. Part –A shall be divided into four sections and part-B shall also be divided into four sections and Part-B is also divided into four sections. Answer booklet and OMR sheet shall be issued separately for Physical Sciences (Part-A) and Biological Sciences (Part-B) to facilitate evaluation with out any difficulty.

h) There is no change in the marks pattern of Composite courses such as 03T/04S and 03U/08H, 05A, 06P and the OSSC courses.

i) There is no change in the marks pattern of Vocational courses.

j) The examinations shall be conducted duly following the containment, control and prevention of COVID-19 guidelines issued by the Ministry of Home Affairs, Government of India and guidelines issued by the Government of Andhra Pradesh from time to time.

3. The Commissioner of School Education, A.P. / the Director SCERT, AP and the Director of Government Examinations, AP shall take further necessary action in the matter accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B.RAJSEKHAR**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## మార్చి 31 వరకు పిఎఫ్ వడ్డీరేట్లు

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

Provident Fund - Interest rates on General Provident Fund (Andhra Pradesh) for the subscribers of GPF and other similar funds at the rate of 7.9% (Seven point Nine percent) per annum with effect from 01.01.2020 to 31.03.2020 for the year 2019-20 –Orders - Issued.

**FINANCE (HR-III- Pension) DEPARTMENT**

**G.O.RT.No. 1689** **Dated: 22-06-2020**

**Read the following:-**

1. G.O.Rt.No.2134, Finance (HR.III - Pension) Department, Dt.01.05.2019.
2. GOI, Resolution F. No. 5(2)-B(PD)/2019, Government of India, Ministry of Finance, Department of Economic Affairs (Budget Division), Dt.15.01.2020

**ORDER:**

According to Rule 13(1) of General Provident Fund (Andhra Pradesh) Rules 1935, Government shall pay to the credit of the account of a subscriber interest at such rate as may be determined for each year according to the method of calculation prescribed from time to time by the Government of India for payment of interest on subscription to the General provident Fund in respect of Central Services.

2. In the G.O.1st read above, the State Government have adopted the interest rate of 7.9% per annum with effect from 01.10.2019 to 31.12.2019 during the year 2019-20 on the following Provident Funds and other similar funds maintained by the Government Andhra Pradesh on par with rates of Government of India.

a. The General Provident Fund (Andhra Pradesh) Rules1935
b. The Electricity Department Provident Fund Rules.
c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
d. Government Distilleries Employees Provident Fund
e. Andhra Pradesh Government Life Insurance Fund.
f. Andhra Pradesh Employees Welfare Fund Rules.

3. In the reference 2nd read above, the Government of India announced interest rate at 7.9% per annum for the period from 01.01.2020 to 31.03.2020 on these provident funds.

4. Government after careful examination of the matter hereby ordered to continue the rate of interest at 7.9% per annum for the period from 01.01.2020 to 31.03.2020 during the year 2019-20 on the following Provident Funds and other similar funds maintained by the Government of Andhra Pradesh on par with rates of Government of India.

a. The General Provident Fund (Andhra Pradesh) Rules1935
b. The Electricity Department Provident Fund Rules.
c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
d. Government Distilleries Employees Provident Fund
e. Andhra Pradesh Government Life Insurance Fund.
f. Andhra Pradesh Employees Welfare Fund Rules.

5. The G.O. is available on Internet and can be accessed at the address http://www.goir.ap.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr.K. VEERA VENKATA SATYANARAYANA**

SPECIAL SECRETARY TO GOVERNMENT (B&HR)

***

## జూన్ 30వరకు పిఎఫ్ వడ్డీ రేట్లు

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

Provident Fund - Interest rates on General Provident Fund (Andhra Pradesh) for the subscribers of GPF and other similar funds at the rate of 7.1% (Seven point One percent) per annum with effect from 01.04.2020 to 30.06.2020 for the year 2020-21 – Orders - Issued.

**FINANCE (HR-III- Pension) DEPARTMENT**

**G.O.RT.No. 1690** **Dated: 22-06-2020**

**Read the following:-**

1. G.O.Rt.No.2134, Finance (HR.III - Pension) Department, Dt.01.05.2019.
2. G.O.Rt.No.1689, Fin. (HR.III - Pension) Deptt, Dt.22.06.2020.
3. GOI, Resolution F. No. 5(2)-B(PD)/2020, Government of India, Ministry of Finance, Department of Economic Affairs (Budget Division), Dt.07.04.2020

**ORDER:**

According to Rule 13(1) of General Provident Fund (Andhra Pradesh) Rules 1935, Government shall pay to the credit of the account of a subscriber interest at such rate as may be determined for each year according to the method of calculation prescribed from time to time by the Government of India for payment of interest on subscription to the General provident Fund in respect of Central Services.

2. In the G.O.1st read above, the State Government have adopted the interest rate of 7.9% per annum with effect from 01.10.2019 to 31.12.2019 and in the reference 2nd read above, continued the rate of interest of 7.9% per annum with effect from 01.01.2020 to 31.03.2020 during the year 2019-20 on the following Provident Funds and other similar funds maintained by the Government Andhra Pradesh on par with rates of Government of India.

a. The General Provident Fund (Andhra Pradesh) Rules1935
b. The Electricity Department Provident Fund Rules.
c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
d. Government Distilleries Employees Provident Fund
e. Andhra Pradesh Government Life Insurance Fund.
f. Andhra Pradesh Employees Welfare Fund Rules.

3. In the reference 3rd read above, the Government of India announced interest rate at 7.1% per annum for the period from 01.04.2020 to 30.06.2020 on these provident funds.

4. Government after careful examination of the matter hereby ordered to adopt the rate of interest at 7.1% (Seven point One percent) per annum for the period from 01.04.2020 to 30.06.2020 during the year 2020-21 on the following Provident Funds and other similar funds maintained by the Government of Andhra Pradesh on par with rates of Government of India.

a. The General Provident Fund (Andhra Pradesh) Rules1935
b. The Electricity Department Provident Fund Rules.
c. Emergency Cut and Compulsory Saving Rules, 1949.
d. Government Distilleries Employees Provident Fund
e. Andhra Pradesh Government Life Insurance Fund.
f. Andhra Pradesh Employees Welfare Fund Rules.

5. The G.O. is available on Internet and can be accessed at the address http://www.goir.ap.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**Dr.K.VEERA VENKATA SATYANARAYANA**

SPECIAL SECRETARY TO GOVERNMENT (B&HR)

***

## కరోనా కేసులు ఆరోగ్యశ్రీలో చేర్చుట

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

HM & FW Dept. – Inclusion of certain procedures under Dr YSR Aarogyasri Scheme to treat the cases of Suspected and Confirmed positive COVID –19 cases – Orders - Issued.

**HEALTH, MEDICAL & FAMILY WELFARE (I) DEPARTMENT**

**G.O.Ms.No.77** **Dated.08.07.2020**

**Read the following:**

1) Circular DrYSRAHCT/P&C/COVID19/DrYSRAS/2020, dt:11.03.2020
2) G.O.Rt.No.215, Health, Medical & Family Welfare(B2) Dept., dt: 24.03.2020.
3) From the CEO, Dr.YSRAHCT, Guntur, Lr.No.DrYSRAHCT/COVID-19/1365/DrYSRAS/2019,Dt.28-03-2020.
4) G.O.Ms.51, Health Medical & Family Welfare (I.1) Dept., dt:20.06.2020.
5) Circular No. DrYSRAHCT/COVID-19/1365-NP/2020, dt:10.04.2020
6) From the CEO., Dr. YSR AHCT, Guntur e-file No.YSRAS-21023/1/2020 EHS-YSRAS, Dt:24.06.2020.

****

**ORDER:**

The World Health Organisation has declared the COVID -19 as Pandemic and the Government of Andhra Pradesh has taken measures to combat the COVID-19 pandemic and have notified the list of designated Government and Private hospitals for treatment of COVID -19 patients completely at Free of cost. Considering the wide spread of COVID – 19 in the State, the Government vide G.O.4th read above, issued orders including the 15 COVID – 19 procedures under Dr YSR Aarogyasri Scheme and accordingly, the CEO., Dr.YSR AHCT has issued guidelines in the circular 5th read above.

2. Further, in view of the present situation consequent to the incidence of COVID-19 in the State, the Government instructed to start the isolated rooms/ wards / Blocks in all the private hospitals to treat the suspected COVID – 19 cases duly following the safety measures. Further vide G.O. 2ndread above, the Government issued orders empowering the District Collector & Magistrate to take over the Wards/Rooms/Blocks / entire hospital based on the requirement and for the good faith of the public health.

3. In view of increase in the no. of COVID -19 cases in the State, it is very much necessary to utilise the services of the Private hospitals to treat the COVID patients and there is urgent need to fix the rates in Private hospital

during this pandemic. Accordingly, a Technical Committee was constituted and a meeting was convened on 20.06.2020 under the Chairmanship of the Special Chief Secretary, HM&FW department. The Technical Committee has suggested the ceiling rates for packages for treatment of COVID -19 in Designated COVID 19 Government Hospitals/Designated COVID -19 Private Hospitals/ Other Hospitals.

4. Government after careful examination of the recommendations of the Committee, hereby decided to accept the same and accordingly issue the following orders, in supersession of the orders issued in G.O. 4th read above.

i. The Technical Committee has designed Per day cost-based on packages for Critical and Non Critical care for COVID – 19 Cases. The following package cost is fixed for the treatment of COVID -19 cases.

| Total Cost per day for Non Critical and Critical Care for COVID – 19 cases Includes Medical Personnel, PPE, Disinfection, Investigations, Medicines, Nutrition etc | | | |
|---|---|---|---|
| **S.No** | **Category** | **Treatment** | **Rate Per day** |
| 1 | Non Critical COVID 19 | Non Critical COVID 19 Treatment per day | 3250* |
| 2 | Critical Care COVID 19 | ICU without ventilator &without NIV (Nasal O2, CPAP, BIPAP, HFNO) per day | 5480 |
| 3 | | ICU with NIV (Nasal O2, CPAP, BIPAP, HFNO) per day | 5980 |
